
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
4.2.2024

# మార్పులు చెందుతున్న మరణశిక్షలు



## చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**ఇటీవల మంత్రి మండలి సమావేశంలో ఓ ప్రయివేటు కంపెనీకి విద్యుత్ ప్లాంట్ల కోసం ఏకంగా 18 వేల ఎకరాలిచ్చిన ప్రభుత్వం ప్రత్యేక రైల్వే జోన్‌కోసం మాత్ర ఓ 50 ఎకరాలు ఇవ్వలేక పోవటం ఆశ్చర్యకర్తం. ఈ విషయమై మీరేమంటారు.**

**– రామకృష్ణ రాజమూరి, విశాఖపట్నం**

మీరన్నది నిజమే... ఏపీలో రైల్వే జోన్ అంశం రాజకీయం సున్నితమైనది. ఐదేళ్ల కింట ఖచ్చింగా ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతున్న సందర్భంలో విశాఖకు రైల్వేజోన్ ప్రకటిస్తూ కేంద్ర కేబిటనెట్ నిర్ణయం తీసుకంది. అయితే ఐదేళ్లు గడినా చిన్న పని కూడా ప్రారంభం కాలేదు. ఏపీ ప్రభుత్వానికి భూమి కేటాయించాలని పదే పదే రైల్వే శాఖ విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో విశాఖ వాసుల చిరకాల కోరిక అయిన రైల్వే జోన్ కల సాకారం కావడం లేదు. డీపీఆర్ ఎప్పుడో రెడీ అయిపోయిందని.. కానీ స్థలం లేకపోవడం వల్లనే పనులు చేయలేకపోతున్నామని అశ్విని వైష్ణవ్ చెబుతున్నారు. వేలాది ఎకరాలు అప్పనంగా పంచుకుతున్న ఏపి సర్కారు వైజాగ్ రైల్వే జోన్ కోసం 53 ఎకరాల స్థలం అవసరం అయినా నేటికి దాపరికం వహించడం చోద్యం చూడటమే. పైదా జోన్ అంశం ఎప్పుడు ప్రస్తావనకు వచ్చిన కేంద్రం నిర్లక్ష్యం అంటూ నెట్టివేసిన సందర్భ్హితు నేకం ఉన్నియి. . రాష్ట్ర ప్రభత్వం కేటాయించాల్సిన భూమి ఇంకా మాకు అందలేదని అది రాగానే పనులు వేగం అందుకుంటాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం రైల్వే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు అంశంపై ఆయన మీడియాతో మాట్లాడిన. సందర్భంగా చేసిన కీలక వ్యాఖ్యలు చూస్తే తప్పు రాష్ట్రప్రభుత్వందే అని తేలిపోతోంది. దేశంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి అన్న లక్ష్యంతో ప్రధాని మోడీ బడ్జెట్ కేటాయింపులు జరిపారని గుర్తు చ్షేరు. 2009–14 లో ఉమ్మడి ఏపీ కి రూ. 886 కోట్లు మాత్రమే కేటాయింపులు ఉండేవన్నారు. ఇప్పుడు కేవలం ఏపికి రూ. 9,138 కోట్లు కేటాయింపు చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ లో ఉన్న రైల్వే లైన్లలో 97% ట్రాక్స్ కి విద్యుదీకరణ పూర్తి అయిందని తెలిపారు. ఏపీలో 72 స్టేషన్లు అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తున్నాం .. 709 పైై ఓవర్, అండర్ బ్రిడ్జి ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అయోధ్యకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కొత్త రైళ్లు వేస్తామని కేంద్రం మంత్రి తెలిపారు. వారానికి ఒక కొత్త రైలు నిర్మాణం జరుగుతోందని.. కొత్తవి అందుబాటులోకి రాగానే కొత్త సర్వీస్ మొదలు అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రలో చాలా వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయిని గుర్తు చేశారు.

**తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పదవి చేపట్టినప్పటి న్నుంచి సంయమనంతో వ్యవహరిస్తున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి కనిపిస్తున్నారు. గతంలో ఆయనకు ఎదురైన అనుభవాలతో పదవి దక్కగానే ఆవేశ పడతారని..బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడతారని అనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి పాలనపై మాత్రమే దృష్టి పెట్టారు. కానీ అనివార్యంగా కొన్ని విచారణలు చేపట్టాల్సి వచ్చింది. మేడిగడ్డ కుంగిపోవడంతో దానిపై విచారణను విజిలెన్స్ కు అప్పగించారు. ప్రాథమిక నివేదిక సిద్ధం అయిందని.. అందులో చాలా సంచలన విషయాలున్నాయని మీడియాకు లీక్ అయింది. మీరేమంటారు.**

**ఎన్. విజయశాంతి, హైదరాబాద్**

మీరన్నది నిజమే.. ప్రోజెక్టులలో అవినీతితో పాటు హెచ్ఎండీఏలో చాలా కాలం చక్రం తిప్పిన శివబాలకృష్ణపై ఏసీబీ దాడుల్లో సంచలనాలు బయటపడ్డారు. అదే సమయంలో కేసీఆర్ కు అత్యంత సన్నిహితునిగా ముద్ర పడిన సోమేష్ కుమార్ పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్లుగా బయటకు వచ్చింది. వీటిపై ప్రభుత్వం దూకుడుగా వ్యవహిరంచడం లేదు. నింపాదిగానే వ్యవహరిస్తోంది. రాజకీయాల్లో కక్ష సాధింపులు అనేవి ఎప్పుడూ ఎదుర్కొనే వారికే మేలు చేస్తాయి. ఇదే చరిత్ర చెబుతోంది. జైలుకు వెళ్లిననేతలు ముఖ్యమంత్రులు అయ్యారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో కేసీఆర్ కు ప్రత్యా మ్నాయంగా నిలబడ్డారంటే.. ఆయనను కేసీఆర్ అంతగా టార్గెట్ చేయబట్టే. తాను కేసీఆర్ ను ప్రత్యర్థిగా ఎంచుకోలేదని.. తననే కేసీఆర్ ప్రత్యర్థిగా ఎంచుకున్నారని రేవంత్ రెడ్డి చెబుతూంటారు. రేవంత్ ను ఏదో చేయాలని టార్గెట్ చేయడంతో అదే ఆయనకు మేలు చేసింది. ఈ సూక్ష్మసిద్ధాంతం బాగాతెలుసు కాబట్టే రేవంత్ రెడ్డి పదవి చేపట్టగానే ఆవేశపడలేదు. అలా అని వదిలేయలేదని తాజా పరిణామాలను బట్టి అర్థమవుతుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ప్రతి కేసూ బీఆర్ఎస్ దగ్గరకు వెళ్తుందన్న వాదన వినిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పదేళ్లలో హైదరాబాద్ చుట్టుపక్కల జరిగిన భూ దందాలపై లెక్కలేన్ని ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా రేవంత్ రెడ్డి ఎన్నో ఆరోపణలు చేశారు. కోర్టుల్లో కేసులు వేశారు. ఇప్పుడు రేవంత్ సీఎం అయ్షేరు.ఆరోపణలు ఇప్పుడు చేయడం లేదు. మెల్లగా ఎక్కడ నొక్కితే భూదందాలన్నీ బయటకు వస్తాయో అక్కడ నొక్కుతోంది ప్రభుత్వం. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అరెస్ట్ తర్వాత వ్యవహారంలో భూదందాలు అన్నీ ఎవరి కేంద్రంగా నడిచాయో వారి దగ్గరకు కేసులు చేరుతున్న సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు.అందుకే ఇదంతా వ్యూహాత్మకంగా రేవంత్ అమలు చేస్తున్న వ్యూహంగా భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ వేల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని చాలా కాలంగా తెలంగాణ ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. సరైన సౌకర్యాలు లేకపోయిన హైరైజ్ అపార్టుమెంట్లకు అనుమతులు ఇవ్వడం దగ్గర్నుంచి ఎన్నో అవకతవకలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం మారగానే అన్నింటి లెక్క సరి చేస్తారని అనుకున్నారు . చేస్తున్నారు కూడా. కానీ ఎవరూ ఊహించని రీతిలో. కక్ష సాధింపు అనే ఆరోపణలు రాకుండా కింది స్థాయి నుంచి ఏం జరిగిందో బయటకు తీసుకంటూ వస్తున్నారు.

## లెజెండ్

# తెలుగు కళామ తల్లి ముద్దుబిడ్డ తిరుమలేశ్వరరావు



"కృషి వుంటే మనుషులు ఋషులవుతారు/ మహా పురుషులవుతారు/ తరతరాలకు తరగని ఇలవేల్పులవుతారు/.." అన్న పాట విన్నప్పుడు తిరుమలేశ్వరావు గారు గుర్తుకొస్తారు. వీరు కృషి, పట్టుదల, ఆత్మబలం, ఆత్మవిశ్వాసం వీటన్నింటిని ఊపిరిగా నింపుకొని దివి నుండి భువికి దిగివచ్చిన తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ. ఈ అపర మేధావి, రచయి–ంత, డైలాగ్ రైటర్, సినిమా, టీవీ నటులు, రంగస్థల నటులు, నిర్మాత, దర్శకులు, షార్ట్ ఫిలిం రచయిత నటులు, ఇంకా పంచాయితీరాజ్ ఆఫీస్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా.... ఇలా అన్ని రంగాలలో బహుమ–ంఖీయంగా వెలుగొందుతున్న తిరుమలేశ్వరావు గారి పేరు వినగానే తెలుగు కళామతల్లి ఆనందంతో పరవశించిపోతుంది. ప్రకృతి మాత సైతం వీరి నట వైదుష్యానికి మెచ్చి పిల్లగాలుల్ని కూల్ కూల్ గా ప్రసరింప చేస్తుంది. చిలకమ్మ సైతం తన చిలక పలుకుల్ని వీరి డైలాగ్స్ తో జతకట్టి మరీ పలకరిస్తుంది. వీరినట విన్యాసానికి నాట్య మయూరి కూడా పురివిప్పి నాట్య విన్యాసాలను ప్రదర్శిస్తుంది. భారతమాత సైతం వీరి ప్రతిభకు మెచ్చి మువ్వన్నెల జెండా రెపరెపల్ని విశ్వవ్యాపితం చేస్తుంది. ఇంతటి ప్రతిభా మూర్తిగా వెలుగొందుతూ "బహుమఖ ప్రజ్ఞ" అన్న పదానికి సరికొత్త అర్థాన్ని తెచ్చిన తిరుమలేశ్వరరావు గారు మన గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ కే తలమానికమైన గుంటూరులో శ్రీ వెంకటస్వామి, శ్రీమతి తిరుపతమ్మ పుణ్య దంపతుల ఇంట నట సార్వభౌముడిగా జన్మిం చారు. వీరు చిన్నతనం నుంచి కూడా ఎంతో చురుగ్గా, ఉత్సా హం గా ఉంటూ చదువులో కూడా అత్యంత ప్రతిభను కనబరిచేవారు. పాఠశాల విద్య నభ్యసస్తున్నప్పటి నుండి నటనన్నా, రచనా రంగం అన్న మక్కువ చూపేవారు. అదే రెట్టింపు ఉత్సాహంతో ఉన్నత పోస్టు గ్రాడ్యుయోషన్ ను అత్యధిక మార్కులతో పాసయ్యి హ్యాట్రిక్ సాధించారు. పంచాయితీ రాజ్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే రచనారంగంపై మక్కువతో ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చారు. మొట్టమొదటి నుంచి కూడా పెద్ద పెద్ద రచనలతోనే వీరి సాహితీ ప్రస్థానం మొదలైంది.

రంగస్థల నటుడిగా ఎన్నో నాటకాల్లో స్టేజి మీద నటించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. సాహితీ మాతకు నీరాజనాలర్పిస్తూ ఈ నాటక రచయిత "పొద్దుపొడిచింది, వన్ ప్లస్ వన్ ఈజ్ ఈక్వల్ టు వన్, నాటకం కోసం, గడ్డిపరకలు, మూన్ లైట్..." లాంటి ఎన్నో మరెన్నో నాటికలు రాయడమే కాదు ఆయా నాటికల్లో నటించి నటనకు చక్కని భాష్యం చెప్పారు. ఇంకా వీరు ప్రముఖ వ్యాఖ్యాత సుమా కనకాలతో కలిసి "రేపటి మహిళ"లో నటించి ఓ మంచి భర్తగా తన నటనకు జీవం పోసి అందరి ప్రసంశలు అందుకున్నారు. ఇంకా ప్రముఖ నటీమణులు రాగిణి, తెలంగాణ శకుంతల, బృంద, నాగమణి, శ్రీవాణిలతో నటించి నటనకే వన్నెతెచ్చారు తిరుమలేశ్వరావు గారు. ఇంకా సాంఘిక నాటకాలు, చారిత్రక నాటకాలైన నేతాజీ, గౌతమ బుద్ధ, విక్రమాదిత్య, శ్రమణకం వంటి అద్భుతమైన కథాంశాలతో కూడిన నాటికలు, సీరియల్స్ లో నటించి తన నటనకు జీవం పోశారు.

తెలుగు భాష పై ఉన్న అమితమైన మక్కువతో తెలుగు భాషలోని గొప్పతనాన్ని తెలియజేస్తూ అమ్మ భాషలోని కమ్మనైన మాధుర్యాన్ని తెలియజేసే "చెయ్యెత్తి జై కొట్టు" దూరదర్శన్ నాటికలో ప్రధాన పాత్ర పోషించి తెలుగు భాషకు జేజేలు అర్పించారు. ఇంకా దూరదర్శన్ లోనే "నేర్పరి సుమతి, ఆత్మస్థైర్యం" వంటి నాటికల్లో నటించి తోటి నటులందరికీ ఆదర్శంగా నిలిచారు. "ప్రజా నాయకుడు" సీరియల్ లో కూడా ప్రధాన పాత్ర పోషించి అందరి చేత సెహభాష్ అనిపించుకున్నారు. నవ్వించడం ఒక యోగం అన్న చందాన "పూతరేకులు" పేరుతో 12 కామెడీ స్కిట్స్ తో హాస్యాన్ని పండించి అందర్నీ కడుపుబ్బ నవ్వించారు. ఇలా వీరు నాటకం జీవితానికి ప్రతిలిపిగా, వాస్తవానికి ప్రతిబింబంగా ఉండాలని నవరసాలను సంధించి నాటకానికి వాస్తవికతను జోడించి అద్భుతంగా ఆయా పాత్రలకు న్యాయం చేకూరుస్తూ నట విరాట్ గా భాసిల్లుతున్నారు.

(మిగతా వచ్చేవారం)

**పింగళి భాగ్యలక్ష్మి, 9704725609**



## నవ కవిత్వం

### అంతర్ముఖం



ఎవరూ లేని అడవిలో చెట్టూ
పుట్టా ఒక సెలయేరు
బిగ్గరగా అతిబిగ్గరగా
ఒంటరైన ఏడుపు
కళ్ళు తుడుస్తూ
గాలి ఓదార్పు
వెన్ను తడుతూ
కొమ్మ రాల్చిన ఆకు...
కనులకు సర్ది
చెప్పగలుగుతున్నాను
కానీ, కన్నీటికి మాత్రం
ఎలా చెప్పేది


మూసుకున్న కనురెప్పల
దాటి సంద్రం
ఉబికి ఉబికి వస్తూ
కన్నీటి వేదన అలలు...
చుట్టూతా మనుషులే
అయినా అర్థమే కాని
ఒక ఒంటరితనం
నవ్వుల ముసుగు చాటున
దుఃఖపు అంతర్ముఖం
లోకం గమనింపుకు ముందే
ఆవిరి అవుతూ కన్నీరు...
బాధ ఎందుకని కన్నీటినడిగితే
మనసు నడగమని
మందలిస్తోంది
ఏంటని మనసు నడిగితే
నాకేవిషయం
తెలియదంటోంది..
ఆవిరైన కన్నీరు కళ్ళు
తుడిచిన గాలి
యుద్ధానికి సిద్ధం అవుతూ
నేనువెన్నుతట్టిన
ఆకు కొమ్మన కొత్త చివురు
ఎదురుగా అదే లోకం...

**అశోక్ గుంటుక**
**9908144099**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**

అమెరికా అధ్యక్ష ఎన్నికలపై రచయిత ఇచ్చిన విశ్లేషణ అదిరింది. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవాదాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉ పయోగ పడుతుందని నా మనవి. **–బి మధుశేఖర్, హైదరాబాద్**




**ఘుమఘుమలు అదురుతున్నాయి**

వారం వారం భాగ్యలక్ష్మి వివిధ రకాలైన వెరైటీ వంటలు రాస్తూ, ఆరో పేజీని ఘుమఘుమలాడి స్తు న్నారు. ఆరోగ్యం, ఆనందం సమ్మి ళితంగా ఆమె చేస్తున్న ప్రయోగా లకు ధన్యవాదా లు. ఆమె నుంచి మరిన్ని కొత్త వంటల రుచులను కోరుకుంటు న్నాం. స్వీట్లు, స్నేక్స్ తయారీలోనూ కొత్త కొత్త రుచులను పరిచయం చేయాలను ఆశిస్తున్నాం.
**– వారాంతపు రజనీ, వరంగల్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.
**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**
**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. అలాగే రంకు ధారావాహిక మెచ్చు కోలు గా ఉంది. రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచనలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు
**– జి. సర్వేశ్వరరావు, తెనాలి**


## అందాల రాశి




ఎవరీ సుమ సుకుమారి
ఎవరీ వన మయూరి
ఎవరీ నవ యవ్వన నారి
ఎవరీ తేనె కళ్ళ వయ్యారి
ఎవరీ ముద్దు గుమ్మ
ఎవరీ పూల రెమ్మ
ఎవరీ అపరంజి కొమ్మ
ఎవరీ పుత్తడి బొమ్మ
ఎవరీ అందాల ఇంతి
ఎవరీ ముద్దుల బంతి
ఏ ఇంటిదీ చేమంతి
ఏ కంటి వెలుగీ శాంతి
ఎంత తీయని స్నేహమో
తనివి తీరని మోహమో
ఎంత చక్కని రూపమో
జక్కన చెక్కిన శిల్పమో!
ఎంత విరహ తాపమో
ఏ మేనక సౌందర్యమో
ఎంత మధుర దాహమో
ఏ కవీ రాయని కావ్యమో!
ఎవరీ సరిగమల సొగసరి
ఎవరీ సోగ కనుల సింగారి
ఎవరీ చిరు నగవుల బంగారి
ఎవరీ మధురిమల మాధురి
ఎవరీ మేఘ మాలిక
ఎవరీ హంస తూలిక
ఎవరీ సీతాకోక చిలుక
ఎవరీ సింగారాల మొలక
ఎవరీ సోయగాల తూనీగ
ఎవరీ శిరీష కోమల తేనెటీగ
ఎవరీ మనోహర మెరుపుతీగ
ఎవరీ ముగ్ధ మోహన మల్లె తీగ
ఎవరీ వన్నెల చిన్నెల వెన్నెమ్మ
ఎవరీ మధుర గాన కోకిలమ్మ
ఎవరీ ఆనందాల ఆమనమ్మ
ఎవరీ సుగంధాల కుందనపు బొమ్మ
నాయెద గిల్లిన నవమల్లిక
నా మది దాగిన దేవకన్యక
నా మనసు పాడిన రసరమ్య గీతిక
నా హృది ఒదిగిన ప్రేమకానుక
ఎవరీ తెలుగింటి వనిత
ఎవరీ వెలుగంటి కాంత
ఎవరీ అనురాగ దేవత
ఎవరీ మృదు మంజుల మమత

**గుండాల నరేంద్ర బాబు**
**9493235992**

ఫన్ చెన్








నారు

# సూర్య బుడత

**బాలల కథ**

## సమయస్ఫూర్తి





కుందేలు,తాబేలు,ఉడుత మూడు మంచి స్నేహితులు.కుందేలుకి కంగారెక్కువ.ఆలస్యం అమృత విషం అంటుంది.తాబేలు నిదానస్తురాలు .నిదానమే ప్రధానం అంటుంది.ఉడతమాత్రం సమయానికి అనుకూలంగా, ముందు చూపుతో సమయస్ఫూర్తి గా నడుచుకోవాలి అంటుంది.ఉడుతతో ఏకీభవించకుండా కుందేలు,తాబేలు తమ వాదనలే సరైనవని విభేదించేవి.

ఒక రోజు నిదానమే ప్రధానం అనుకుంటూ వెళుతున్న తాబేలు పై తోడేలు దాడి చేయబోయింది. అది గమనించిన ఉడుత చెట్టు చాటునుంచి సింహంలా అనుకరిస్తూ గర్జించింది. అది పసిగట్టిన తోడేలు తనకి సింహం నుండి ముప్పు వాటిల్లుతుందని తాబేలును వదిలేసి పలాయనం చిత్తగించింది. అంతలో అటు కంగారుగా వస్తున్న కుందేలు ఆలస్యం అమృత విషం అనుకుంటూ దారిలో గమనించదీకుండాఊబిలో చిక్కుకుంది.ఊడలు పట్టుకుని ఊగుతున్న ఉడుత కుందేలును చూసి ఊడను ఊబిలోకి అందించింది.ఊడను పట్టుకుని కుందేలు బ్రతుకు జీవుడా అంటూ ఊబిలోంచి బయట పడింది.

ముందు చూపుతో సమయస్ఫూర్తి గా నడుచుకోక పోతే ప్రమాదం వాటిల్లు తుందని ఉడుత వాదనే సరైనదని తెలుసుకున్న కుందేలు, తాబేలు ఉడుత అభిప్రాయాన్ని ఏకీభవించి తాము కూడా సమయస్ఫూర్తి గా నడుచు కోవడం నేర్చుకున్నాయి.


**– కయ్యూరు బాలసుబ్రమణ్యం, 9441791239**
















### మంచిమాట

ప్రశాంతంగా జీవించాలనుకుంటే...
ఎదుటివారు మారాలని ఆశించకండి,
మార్చాలని ప్రయత్నించకండి-
మీరే మారండి. కాళ్ళకి ఏమీ
గుచ్చుకోకుండా ఉండాలంటే...
మనం చెప్పులు వేసుకుంటాంగానీ
వీధంతా తివాచీ పరచం కదా.

# దేవుడి భార్య



## సరికొత్త సీరియల్

(గతవారం తరువాయి)

సమాజంలో ఒక వర్గం ప్రజలు మరో వర్గం ప్రజలను చెప్పు చేతుల్లో పెట్టుకోడానికే. ఇదే నాటి నుండి నేటి వరకు జరుగుతోంది. ప్రజలు మేల్కొనే వరకు జరుగుతూనే ఉంటుంది.

రెండు రోజుల తర్వాత అమ్మవారి నోటి వాక్కు వచ్చింది. ఊరిలో పది మంది ఆడపిల్లలను దేవుడికిచ్చి పెళ్లి చేశారు. అందరూ 15,16,13 వయస్సు వారే. తమ బిడ్డలను ఎందుకు దేవుడికిచ్చి పెళ్లి చేయాలని ఎవరూ అడగలేదు, అడిగే ధైర్యం లేదు. అమ్మవారు చెప్పగానే పిల్లలను కొట్టి, తిట్టి, చావబాది పెళ్లి చేశారు. పెద్ద మనిషి అయినవారు వేరుగా గుడిసెలో ఉండాలి, కానివారు వాళ్ల ఇంట్లోనే ఉండి పెద్ద మనిషైన తర్వాత ఈసరయ్య పక్కలో పండి వేరు గుడిసెకు మారాలి.

కొంతమంది బాధగా, కొంతమంది సంతోషంగా, కొంతమంది అయిష్టంగా తమ బిడ్డలను దేవుడికి ఇచ్చి పెళ్లి చేశారు. ఒకరోజు ముగ్గురితో, ఇంకో రోజు ఇద్దరితో, ఒక్కోసారి ఐదారు మందితో కూడా ఈసరయ్య పడుకున్నాడు. ఎంతోమంది అమాయక ఆడ పిల్లల జీవితాలను నాశనం చేశాడు. దేవదాసి ఆచారం స్త్రీజాతిని తరతరాలుగా వెంటాడుతోంది, వేటాడుతోంది, పీడిస్తోంది, హింసిస్తోంది, శారీరకంగా, మానసికంగా కుంగిపోయేలా చేసింది.

నడిపమ్మ గుండెలు పగిలేలా ఏడ్చింది. గుడిసె గుడిసెకు తిరిగి మీ బిడ్డలను దేవుడికి ఇచ్చి పెళ్లి చేయద్దని బతిమిలాడింది. ఇదంతా కుట్ర, మోసం, అన్యాయమని మొత్తుకుంది.

అలా మాట్లాడకు అమ్మవారికి కోపం వస్తుందని కొందరు, మంచో చెడో దాని రాత అలా రాసి పెట్టి ఉంది.. మేమేమీ చేయలేమని మరికొందరు, నిజమే కాని మా బిడ్డకు పెళ్లి చేయలేము, చేసే స్తోమత లేదు, దేవుడికిచ్చి పెళ్లి చేస్తే దాని బతుకు అది బతుక్కుంటుందని ఇంకొంత మంది, ఇది దేవుడు మాకిచ్చిన అదృష్టం దాన్ని వదులుకోలేమని, ఇలాంటి అవకాశం ఎవరికీ రాదని మరికొందరు.

అమాయకుల మూర త్వాన్ని, అమాయకత్వాన్ని, నిస్సహాయతను, చేతకానితనాన్ని వాడుకున్నారు, వాడుకుంటున్నారు, వాడుకుంటూనే ఉంటారు. చైతన్యవంతులు అయ్యేవరకు, నిజాలు తెలుసుకునేవరకు, నిజాన్ని నిజంగా స్వీకరించేవరకు.

***

నడిపమ్మ గుడిసె పక్కన మరో ఆరు గుడిసెలు పడ్డాయి. సీతవ్వ, రామక్క, లచ్చుమ్మ నడిపమ్మకు తోడయ్యారు. ఒకరి బాధలు మరొకరు చెప్పుకొని ఏడ్చుకున్నారు, బాధపడ్డారు, కుమిలిపోయారు, మనలాగా ఎవరికీ జరగకూడదని మాట్లాడుకున్నారు.

తెల్లటి శరీరం, ఎర్రటి పెదవులు, నల్లటి కనుగుడ్లతో లేత కమలంలా, అప్పుడే వికసించిన వెన్నెలలా ఉంటుంది అనసూయ. అనసూయకు 16 సంవత్సరాలే కాని అలా కనపడదు. పెద్ద వయసు దానిలా కనపడుతుంది. ముక్కు మీద కోపం, ఏదైనా సరే ముఖం మీదే కొట్టినట్టు చెప్తుంది. నడిపమ్మ ఇంటికి ఎక్కువ మంది వెళ్ళడం అనసూయకు నచ్చలేదు. నడిపమ్మ కనపడితే చాలు మూతి ముడుచుకుంటుంది, వినపడకుండా తనలో తానే గొణుక్కుంటుంది. రెండు సార్లు చూసి ఊరుకుంది నడిపమ్మ. మూడోసారి పిలిచి చివాట్లు పెట్టింది.

'నీకేం ద్రోహం చేశానని? నన్ను శత్రువులా చూస్తున్నావు. ఇది మన బతుకు కాదు, మనం ఇలా బతకకూడదు. మనమంతా ఏకమై పోరాడాలే తప్ప మనలో మనమే గొడవ పెట్టుకుంటే ఎలా?'

'పోరాటాలు, గీరాటాలు నువ్వే చేసుకో, నాకవసరం లేదు. ఇదే బాగుంది, సుఖంగా ఉంది. ఒక ముండాకొడుకు దగ్గరే ఉండే కంటే ఇలా నలుగురితో ఉండటమే మేలు. మా బావ డబ్బు కోసం అక్కను నానాహింసలు పెడుతున్నాడు. వదిలేసిరా అంటే రాదు. ఒకసారి పెళ్ళైతే చావైనా, బతుకైనా తన దగ్గరే అంటుంది. ఆ పెళ్లి కంటే ఇలా ఉండటమే నయం. ఇక్కడ నన్ను ఎవరూ ఏమీ అనరు, ఆ బట్టలు వేసుకో, ఈ బట్టలు వేసుకో అని చెప్పారు. వాళ్ల హుకుం నాపై జారి చేయలేరు. ఏమైనా మాట్లాడితే తన్ని పంపుతానని మూతి తిప్పుకొని వెళ్ళిపోయింది.'

వినేరకం కాదని మనసులో అనుకోని అనసూయతో మాట్లాడకుంటేనే మంచిదనుకుంది నడిపమ్మ.

నడిపమ్మ, సీతవ్వ, రామక్క, లచ్చుమ్మ ఒకరికి ఒకరు తోడుగా, నీడగా ఉన్నారు. నలుగురు కలిసి గుడికి వెళ్ళడం, వాళ్లకు కావాల్సిన వంటలు వండుకొని తినడం, దేవదాసి ఆచారాన్ని తీసేయాలంటే ఎలా చేయాలో మాట్లాడుకోవడం చేస్తుండేవారు.

నడిపమ్మ మళ్ళీ గర్భవతి అయ్యింది. గర్భవతని తెలిసిన తర్వాత ఇంటికి ఎవరినీ రానివ్వడం లేదు. ప్రసవం అయ్యేవరకు ఎవరూ రాడానికి వీలు లేదని ముఖం మీదే చెప్పింది. ఊరి పెద్దలు నడిపమ్మను పిలిపించి 'ఏమే? దేవదాసి దానికి పిల్లలు వద్దని చెప్పినాము కదా! ఆచారి దగ్గరకు వెళ్లి తీయించుకో.'

'లేదు తీయించుకునేది లేదు. ఏం చేస్తారు? మహా అయితే కొడతారు, తిడతారు, తంతారు లేదంటే చంపుతారు అంతే కదా! మీరు ఏం చేసినా నా బిడ్డను చంపుకునేది లేదు.' ఎదిరించింది, చెప్పుతో కొట్టినట్టు మాట్లాడింది.

'ఏమే? ఎవరిని చూసుకొని నీ పొగరు, నాలుక తెగుతుంది' గర్జించాడు ఈసరయ్య.

'నువ్వు నాలుక కోస్తే నేను చూస్తూ ఊరికే ఉంటానా? నాకూ చేతులు ఉన్నాయి, నా దగ్గరా కత్తి ఉంది అనగానే ఎగిచ్చి రొమ్ములపై తన్నాడు.'

'లంజాకొడకా! నన్నే తంతావా? నీ అంతు చూస్తానంటూ ఈసరయ్య మీదకు దూసుకుపోయింది, చెప్పు కాలుతో తన్నింది, పంచె ఊడగొట్టింది. ఏం జరుగుతోందో ఎవరికీ అర్థం కాలేదు. నోర్లు ఎల్లబెట్టారు, చోద్యం చూశారు.'

'ఈసరయ్య మాటకు ఎదురు తిరిగే మొగోడే ఆ ఊర్లో లేదు. అలాంటిది ఒక దేవదాసి ఈసరయ్యను అంతేసి మాటలు అనడం, తన్నడం చూసి ఊరి ప్రజలు నిస్తేజంగా ఉండిపోయారు.' శభాష్! నడిపమ్మ మంచిపని చేసిందని కొందరు, ఆడ పులి అని కొందరు, ఈసరయ్య పాపం పండింది, ఇక ఊర్లో ఎలా బతుకుతాడని కొందరు గొణుక్కున్నారు.

'అమ్మా! తల్లీ! శాంతించు తల్లి! నీ బిడ్డలపై ఆగ్రహం వద్దు తల్లీ అని సీతవ్వ నడిపమ్మ చేతిలో యాప మండలను పెట్టింది. సీతవ్వ ఏం చేస్తోందో నడిపమ్మకు కాసేపు అర్థం కాలేదు. ఆ తర్వాత సీతవ్వ ఆలోచనను పసిగట్టి అమ్మవారు పూనినట్టు నటించింది నడిపమ్మ.'

'నా బిడ్డనే సంపుతారా? నా బిడ్డ మీద కాలు వేయడానికి ఎన్ని దొమ్ములురా? ఈ ఊరిని నాశనం చేస్తా, ఊరు వల్లకాడు అవుతుందని ఊగింది నడిపమ్మ.'

'ప్రజలంతా భయభ్రాంతులకు గురయ్యారు. అమ్మా! తల్లీ! క్షమించు తల్లీ ఇంకొక సారి ఇలా జరగకుండా చూసుకుంటాము. మమ్మల్ని క్షమించు తల్లీ అని కొందరు నడిపమ్మ కాళ్ల మీద పడ్డారు. మరికొందరు హారతి పట్టారు, ఇంకొందరు టెంకాయలు కొట్టారు.'

'పక్కనే అనసూయ కూడా పూనకం వచ్చినట్టు ఊగింది. అది అమ్మవారు కాదురా దెయ్యం. దాన్ని తన్ని తరమండి. అది ఊరిలో ఉంటే ఊరికే దరిద్రం. ఊరి నుండి వెలి వేయండని కోపంగా ఉరిమింది.'

'ఎవరు నిజం చెప్తున్నారో? ఎవరు అబద్ధం చెప్తున్నారో ఊరి ప్రజలకు అర్థం కాలేదు. అందరూ పూజారి వైపు చూశారు. పూజారి ఇద్దరి చేతులను పట్టుకొని నాడిని పరిశీలించాడు. ఇద్దరికీ వచ్చింది అమ్మవారు కాదని, దెయ్యం పట్టిందని చెప్పాడు. వెంటనే పూజారి చెంప ఛెళ్లుమనిపించింది నడిపమ్మ. నన్ను దెయ్యం అంటావా? నీ గురించి, నువ్వు చేస్తున్న ఆకృత్యాల గురించి చెప్పమంటావా? నా మెడలో ఉన్న ముత్యాల హారం ఏమైందో చెప్పు అని గట్టిగా అరిచింది.'

'అవును! పది రోజుల నుండి అమ్మవారి మెడలో ముత్యాలహారం కనిపించడం లేదని గుంపులో నుండి ఎవరో గట్టిగా అరిచారు. నిజమే! మేము కూడా చూశామని మరికొందరు ఆ గొంతును బలపరిచారు. నువ్వు నా ముత్యాల హారాన్ని కాజేసి నీ కూతురికి పంపలేదా? అని జుట్టు పట్టుకొని ఊపింది.'

'క్షమించు తల్లీ! రెండు రోజుల్లో నీ ముత్యాలహారం నీకు సమర్పిస్తానని కాళ్ల మీద పడ్డాడు పూజారి. ఊరి ప్రజలంతా నడిపమ్మ కాళ్ల మీద పడి పొర్లినారు.'

'ఊరి పెద్దలు కలగచేసుకొని నడిపమ్మను గుడిసెకు తీసుకెళ్లండని చెప్పారు. అవమాన భారాన్ని మోయలేకపోయాడు ఈసరయ్య.'

'చెదిరిన జుట్టును సరిచేసుకోలేదు, ఊడిపోయిన పంచెను మళ్ళీ కట్టుకోలేదు, కళ్లలో సముద్రాలు నిండుకున్నాయి, ఎప్పుడూ తల వంచని ఈసరయ్య తల నేల చూపులు చూసింది. ఎవరూ ఈసరయ్యతో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. పనివాడు ఈసరయ్యకు నీళ్లు అందించాడు. గ్లాసును ఇసిరి కొట్టాడు. మెల్లగా.. శవంలా ఇంటికి కదిలాడు.'

'ఆ తర్వాత నడిపమ్మ ఇంటికి ఎవరూ వెళ్ళలేదు. సీతవ్వ తెలివిని మెచ్చుకుంది నడిపమ్మ. ఈసరయ్య ఇంటి నుండి బయటకు రావడం లేదు. రెండు నెలలు, మోడు నెలలు, ఆరు నెలలు గడిచింది ఇంకా రాలేదు. నడిపమ్మ ఆడ బిడ్డకు జన్మనిచ్చింది.'

ఊరంతా పండగ చేసుకుంది. నడిపమ్మ బిడ్డను కూడా దేవదాసిని చేయాలని ఊరి పెద్దలు తీర్మానించారు. నా బిడ్డను దేవదాసిని చేయడానికి ఒప్పుకోనని తెగేసి చెప్పింది. ఊరి పెద్దలను ఎదిరించిందని నడిపమ్మ బట్టలను విప్పి బిత్తలుగా ఎద్దులబండి మీద నిలబెట్టి ఊరంతా ఊరేగించాలని శిక్ష వేశారు. అది ఊరి పెద్దల శిక్ష కాదు ఈసరయ్య తీర్పు, ఈసరయ్య ప్రతీకారం, ఈసరయ్య హుకుం.

ఈసరయ్య గుడిసె నుండి బయటకు రాకుండానే కథ మొత్తం నడిపించాడు. ఊరి మధ్యలో గుంపులు గుంపులుగా జనం. కేకలు, ఈలలు, అరుపులు, పూనకాల మధ్య నడిపమ్మ బట్టలను విప్పారు, ఎద్దుల బండి మీద నడిపమ్మను కట్టెకు కట్టారు.

ఎవడో నడిపమ్మ పాలిండ్లను నలిపాడు, మరెవడో మర్మాంగం మీద చేతులు వేసి కెలికాడు, ఇంకెవడో పిరుదులను కొరికాడు. ఎద్దులబండి మీద ఇద్దరు మగవాళ్లు ఎంత ఆపుతున్న ఎవరూ ఆగడం లేదు. నడిపమ్మ ఊరేగింపు ఈసరయ్య గుడిసె ముందు నిలబడింది. గుడిసె నుండి ఈసరయ్య బయటకు వచ్చాడు, మాసిపోయిన గడ్డం, అలసిపోయిన శరీరం, ఉన్మాదపు చూపులు. ఈసరయ్యను చూసి ఊరి ప్రజలు మెడలు వంచారు, కాళ్ల మీద పడ్డారు.

"వేడి వేడిగా బాగా కాంచిన బాన నీళ్లను నడిపమ్మ శరీరం మీదకు ఇసిరాడు. గట్టి గట్టిగా కేకలు పెట్టింది, అరిచింది, ఈ నరకం వద్దు నన్ను చంపండని బతిమిలాడింది, నాశనం అవుతారని శాపనార్థాలు పెట్టింది."

నడిపమ్మ శరీరం మీద చర్మం ఊడిపోయింది, ఎర్రగా కందింది. ఊరేగింపు తర్వాత గుడిసె దగ్గర పడేసి వెళ్లారు. సీతవ్వ, అనసూయ, రామక్క, లచ్చుమ్మ అందరూ నడిపమ్మను ఎత్తుకొని గుడిసెలోకి తీసుకెళ్లారు.

రామక్క ఆచారి ఇంటికి వెళ్లి గుడిసె దగ్గరికి రమ్మని వేడుకుంది. రాలేనని, వస్తే ఈసరయ్య చంపుతాడని, నేనిచ్చినానని చెప్పమంటే మందు ఇస్తాను అన్నాడు. మందును తీసుకొని నడిపమ్మ శరీరం మొత్తం పూశారు.

అనసూయ కూడా నడిపమ్మతో చేరింది. ఈరోజు నడిపమ్మ రేపు నేనని గ్రహించింది. కలిసి పోరాడాలని నమ్మింది. రెండు నెలల పాటు నడిపమ్మ బిడ్డను, నడిపమ్మను జాగ్రత్తగా చూసుకున్నారు. ఆరునెలల తర్వాత నడిపమ్మ కోలుకుంది. చర్మం మాత్రం తెల్లగా పాలిపోయింది.

ఎలాగైనా సరే ఈసరయ్యను చంపాలి. ఈసరయ్యతో పాటు మన ఊరిలో ఉన్న ఈ దేవదాసి విధానాన్ని లేకుండా చేయాలని మాట్లాడుకున్నారు. దాని కోసం తమకు మరింత మంది తోడు కావాలనుకున్నారు.

అనసూయకు, నడిపమ్మకు పడదని ఈసరయ్య ఉద్దేశం, నమ్మకం. అందుకే అనసూయ ఇంటికి వెళ్ళేవాడు. అనసూయ ఈసరయ్యను ప్రేమగా ఆక్రమించింది, వలపు వల విసిరింది, తన ఊబి లాంటి కౌగిట్లో బిగించుకుంది. కొంగుకు ముడి వేసుకుంది. ఈసరయ్య అనసూయ ఎలా చెపితే అలా వినేవాడు. నాటు సారా పోసింది, గంజాయి ఇచ్చింది. మత్తు, మైకం తన శరీరం సోదినంలో లేదు. ఈసరయ్య శరీరాన్ని ముక్కలు ముక్కలు చేయాలని నడిపమ్మ ఆశ, కోపం, ఆక్రోశం. తన గుడిసెలో చంపితే అనుమానం వస్తుందని ఈసరయ్య గుడిసెకే తీసుకెళ్లింది అనసూయ. అనసూయ వెంట సీతవ్వ, నడిపమ్మ, రామక్క, లచ్చుమ్మ నడిచారు.

ఈసరయ్య నెత్తి మీద బండరాయితో కొట్టాలని నడిపమ్మ, అంగాన్ని కోసి ఊరి మధ్యలో వేలాడతీయాలని సీతవ్వ, కాళ్లు, చేతులు నరికి కుక్కలకి, పందులకి వేయాలని రామక్క అనుకున్నారు. వాళ్లకు జరిగిన అన్యాయం, అక్రమం, అరాచకం, అవమానం, అనైతికం అలా ఆలోచించేలా చేశాయి.

ఈసరయ్యను భుజాలపై వేసుకొని తీసుకెళ్లడం ఎవరో చూసి పూజారికి కబురు ఇచ్చాడు. ఎందుకో అనుమానం, ఏం చేస్తారోనని భయం అంగీ తొడుక్కొని ఈసరయ్య ఇంటికి నడిచాడు పూజారి.

ఈసరయ్యను మంచం మీద పడుకోపెట్టారు. అదే మంచంలో ఎంతమందిని చెరిచాడో, ఎంతమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేశాడో, ఎంతమంది ఆడపిల్లల రక్తంతో తడిసిందో. ఉసురు, పాపం, శిక్ష.

'ఒసేయ్! రా.. నా పక్కలో పడుకో, పంచె విప్పు, ఎగురు, బట్టలు ఎందుకు వేసుకున్నావు? ఎక్కు పైకి ఎక్కు వాంచు అని గొణిగాడు ఈసరయ్య.'

***

"బండరాయితో ఈసరయ్య గుండెలపై బాదింది నడిపమ్మ. పదునైన కత్తితో ఈసరయ్య అంగాన్ని కోసింది సీతవ్వ, కాళ్లు చేతులు నరికి ఊరి పీతిరి దొడ్లో వేశారు. ఊరి మధ్యలో కట్టెను భూమిలో గుచ్చి అంగాన్ని, తలను వేలాడదీశారు." ఈసరయ్యను నరకడం పూజారి చూశాడు. పూజారి చూడటాన్ని అనసూయ చూసింది. మెడ పట్టుకొని గుడిసెలోకి లాగింది. ఈసరయ్యను మేము చంపినట్లు ఎవరికైనా చెపితే నీకు కూడా ఇదే గతి పడుతుందని బెదిరించింది. మేము చెప్పినట్టు చేయకపోతే నిన్ను ముక్కలు ముక్కలు కోసి పంటలకు ఎరువుగా వేస్తామన్నారు. పూజారి హడలిపోయాడు, బతికుంటే నాలుగు హారతులు, మూడు పూజలు చేసుకోనైనా బతకచ్చునుకున్నాడు. ఈసరయ్యను చంపింది అమ్మవారని ఊరి ప్రజలను నమ్మించు. దేవదాసి అనేది అమ్మవారు చెప్పించింది కాదని ఈసరయ్య ఆడించిన నాటకమని ఊరి ప్రజలందరికీ చెప్పు. దేవుడికి పెళ్లి పేరుతో ఆడవాళ్లను అనుభవించవచ్చని ఈసరయ్య అనుకున్నాడని బట్టబయలు చెయ్.

(మిగతా వచ్చేవారం)



రచన : జానీ తక్కెడసిలా
7259511956

# శేషేంద్ర శర్మ సాహిత్య హక్కులు ఆయన కొడుక్కే

17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మన న్యాయవ్యవస్థ కాపీరైట్ల వెనకున్న గుట్టు విప్పింది. ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ గ్రంథ హక్కులు ఎవరికి వర్తిస్తాయనే వ్యవహారంలో కోర్టు స్పష్టత ఇచ్చింది. గ్రంథ హక్కులన్నీ శేషేంద్ర శర్మ సొంత కుమారుడు సాత్యకికే సంక్రమిస్తాయని, ఆయన భార్యగా చెబుతున్న ఇందిరా ధనరాజ్ గిరికి వర్తించవని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. తన కుమారుడైన సాత్యకికి పుస్తకాలపై హక్కుల్ని శేషేంద్ర శర్మ 1989లోనే రాసిచ్చినట్టు గుర్తించింది. ఇందిర సమర్పించిన పత్రాలు నకిలీవని తేల్చి చెప్పింది.

**ప్రస్తుత వివాదం వివరాలేమిటంటే...** "2007లో తెలుగు యూనివర్శిటీకి ఇందిరా దేవి ధన్‌రాజ్‌గిర్ ఆరు లక్షలు ఇచ్చి నాన్న పుస్తకాలు అచ్చు వేయించే ప్రయత్నం చేసింది. కాపీ రైట్స్ నాన్న ఆమెకు రాసిచ్చినట్టు ఒక పత్రాన్ని కూడా కూడా తెలుగు యూనివర్శిటీకి సమర్పించింది. నేను లీగల్ నోటీసు ఇచ్చే సరికి తెలుగు విశ్వవిద్యాలయం ఆ డబ్బును, ఆ పత్రాన్నీ ఆమెకు తిరిగి ఇచ్చింది. దీంతో ఆమె ఆ పత్రాన్ని కోర్టుకు సమర్పించారు. కోర్టు ఆ పత్రాన్ని తెలంగాణ ఫోరెన్సిక్ ల్యాబ్‌కి పంపింది. అది నకిలీదని, నాన్న శేషేంద్ర శర్మ సంతకాన్ని ఫోర్జరీ చేశారని కోర్టు నిర్ధారించింది" అన్నారు గుంటూరు శేషేంద్ర శర్మ కుమారుడు సాత్యకీ. ఇందిరా ధనరాజ్ గిరి రూపొందించిన పత్రం ప్యాలెస్ కుట్రని, ఫోరెన్సిక్ అనాలిసిస్, కోర్టు ద్వారా అది నిరూపితమైందని తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గా ఉన్న ప్రొఫెసర్ సత్యనారాయణ చెబుతున్నారు. మొత్తం మీద శేషేంద్ర శర్మ నిర్దోషి అని రుజువైంది. ఆమె ఒత్తిడికి, చిత్రహింసలకు లొంగకుండా శేషేంద్ర శర్మ తన కుమారుని వైపే నిలిచారన్నది కూడా నిర్ధారణ అయింది..

**ఎవరీ శేషేంద్ర శర్మ :** గుంటూరు శేషేంద్ర శర్మ ప్రముఖ భావకవుల్లో ఒకరు. నెల్లూరు జిల్లా నాగరాజుపాడులో 1927 అక్టోబర్ 20న పుట్టిన శేషేంద్ర శర్మ 18 ఏళ్ల వయసులోనే కవిగా పేరుగాంచారు. అనేక కవితలు, కథలు రాశారు. తొలి భార్య గుంటూరు జానకి (యద్దనపూడి జానకి)కి నలుగురు పిల్లలు. 1970లో ఆయన ఇందిరా దేవి ధన్‌రాజ్ గిర్ అనే ఇండోఆగ్లికన్ రచయితను పెళ్లిచేసుకున్నారు. కవి సేన మ్యానిఫెస్టో అనడంతోనే గుర్తువచ్చే పేరు శేషేంద్ర శర్మది. ఆధునిక సాహిత్యం శేషేంద్ర ఒక సంచలనం. కవితా రంగంలో సుడిగాలి. ఆయన కన్ను మూసిన తరువాత కూడా సంచలనానికి మారుపేరుగా నిలిచారు.

**ఏమిటీ వివాదం...**2007లో మరణించిన ప్రముఖ కవి, గుంటూరు శేషేంద్ర శర్మ పుస్తకాల కాపీరైట్ వివాదం ఇది. 1989 డిసెంబరు 2, 1989న శేషేంద్ర ఒక వీలునామాలో మొత్తం రచనల కాపీరైట్‌ను తన రెండవ, చిన్న కుమారుడు సాత్యకికి తన సొంత దస్తూరితో బదిలీ




చేశారు. శేషేంద్ర జీవించి ఉన్నప్పుడు సాత్యకి తన తండ్రి రాసిన ఏడు పుస్తకాలు పునర్ముద్రించారు. ఆ తర్వాత వివాదం మొదలైంది. శేషేంద్ర శర్మ తన పుస్తకాలపై కాపీరైట్ ను తనకు ఇచ్చారంటూ ఆయన రెండో భార్య ఇందిరా ధనరాజ్ గిరి 2006న ఒక ప్రకటన ఇచ్చారు. ఆ విధంగా శేషేంద్ర పుస్తకాల కాపీరైట్‌ల వివాదం మొదలైంది.



**నేను అవాక్కయ్యానన్న సాత్యకి...**'ఈ ప్రకటన చూసి నేను అవాక్కయ్యా. మా నాన్నగారు తన పుస్తకాలన్నింటి కాపీరైట్లను తన స్వంత చేతివ్రాతతో నాకు ఇచ్చారని, దాని ఆధారంగా నేను కొన్ని పుస్తకాలను తిరిగి ముద్రించానని ఆమెకు బాగా తెలుసు. మా నాన్నగారు 2006 జనవరి 5న ఇందిరా ధనరాజ్‌గిర్‌కి కాపీరైట్‌ను బదిలీ చేసి ఉంటే, ఆమె క్లెయిమ్ చేసినట్లు ఆయన నాకు తెలియజేసి ఉండేవారు. నాకు కాపీరైట్ ఇచ్చినప్పుడు మాతండ్రి వయసు 62 ఏళ్లు. అప్పటికి ఆయన ఆరోగ్యంగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం బాగున్నప్పుడు నాకు ఇచ్చిన కాపీరైట్లను వృద్ధాప్యంలో మార్చాల్సిన అవసరం లేదు. ఇది ఇందిరా ధనరాజ్‌గీర్ కుట్ర, ద్రోహం. 82 ఏళ్ల వయసులో ఇందిరా ఇలాంటి విషయాలపై పోరాటానికి దిగడం ఆమె చిత్తశుద్ధిని, నైతిక స్థాయిని తెలియజేస్తుంది' అని సాత్యకి ఓ ఇంటర్వ్యూలో ఆక్షేపణ చెప్పారు.

**న్యాయనిపుణలతో చర్చించే కోర్టుకు వెళ్లా...** 'నేను ఈ విషయాన్ని కొంతమంది న్యాయ నిపుణులతో చర్చించాను. ఆమె వద్ద ఉన్న పేపర్‌కు విలువ లేదని, అది న్యాయస్థానంలో నిలబడదని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమకాలీన సాహిత్య దృష్టాంతంలో కవులు, రచయితల కాపీరైట్‌లు వారి పిల్లలకు చెందిన సందర్భాలు ఉన్నాయి. చలం పుస్తకాల కాపీరైట్ ఆయన కుమార్తె సౌరీస్‌కి, శ్రీశ్రీ పుస్తకాల హక్కులు ఆయన కుమారుడు రమణకు వెళ్ళాయి. మక్దూమ్ కాపీరైట్‌లు ఆయన కుమారుడు సుస్రత్‌కు వెళ్లాయి. చాలా సందర్భాలలో కవులు వీలునామా రాయలేదు. కానీ నా విషయంలో, మా నాన్న రాసిన స్పష్టమైన వీలునామా ఉంది. ఆయన జీవితకాలంలోనే దాని అమలు కూడా ఉంది' అంటారు సాత్యకి. ఆ విధంగానే తన తండ్రి శేషేంద్ర శర్మ పుస్తకాలపై సాత్యకి హక్కు సంపాయించారు. అయితే దానికి ప్రామాణికత రావడానికి 17 ఏళ్లు పట్టింది.

**ఇందిరా ధనరాజ్ అత్యంత సంపన్నురాలా? :** ఇందిరా ధనరాజ్‌గీర్ అత్యంత సంపన్నురాలు. హైదరాబాద్‌లో ఆమెకు సొంత ప్యాలెస్ ఉంది. ధనరాజ్‌గిర్లు బొంబాయి, హైదరాబాద్ మరియు పూనాలో రాజభవనాలను కలిగి ఉన్నారు. హైదరాబాద్‌కు రెండుసార్లు ప్రధాన మంత్రిగా పనిచేసిన కిషన్ పెర్షాద్ కుటుంబంతో సన్నిహితంగా ఉండేవారు. 1940ల ప్రాంతంలో ఆమె కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, ప్రోగ్రెసివ్ రైటర్స్ మూవ్‌మెంట్ సభ్యుడు మఖ్దూం మొహియుద్దీన్‌తో పరిచయాలుండేవి. మొహియుద్దీన్ జ్ఞాన్ బాగ్ ప్యాలెస్‌ను క్రమం తప్పకుండా సందర్శించగలిగాడు. ఉర్దూలో ద్విపదలు, ఫోటోగ్రఫీ పట్ల ఆసక్తి ఉండేది. 1964లో ఆమె మొదటి కవితా సంపుటి ది అపోస్టల్ పేరుతో ప్రచురించితమైంది. ఆ తర్వాత ఆమె అనేక కవితా సంపుటాలను తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆమె వయసు 92 ఏళ్లు.

# మీరు ఏ ఉద్యోగం, వ్యాపారంలో సక్సెస్ అవుతారో మీ నక్షత్రం చెప్పేస్తుంది!

కొందరికి ఎన్ని ఉద్యోగాలు, వ్యాపారాలు చేసినా కలసిరాదు. ఏంటో ఎంత కష్టపడినా ఇలాగే ఉంటోందని బాధపడతారు. అయితే మీ నక్షత్రం ప్రకారం మీరు ఏ రంగంలో అడుగుపెడితే సక్సెస్ అవుతారో ముందుగా తెలుసుకుంటే అప్పుడు పరాజయం అనేదే ఉండదంటున్నారు జ్యోతిష్య శాస్త్ర పండితులు..మరి మీ నక్షత్రం ప్రకారం మీరు ఏ రంగంలో సక్సెస్ అవుతారో ఇక్కడ తెలుసుకోండి....

**అశ్విని** ఈ నక్షత్రానికి చెందిన వారు ఫ్యాక్టరీ, పోలీసు, మిలటరీ, వైద్యరంగం, రైల్వే, పోస్టల్ శాఖలలో ఉద్యోగాలు కలిసొస్తాయి. మీకు మీరు స్వతంత్రంగా ఉండాలనుకుంటే ప్రైవేటు వైద్యం, ఇనుము, మందుల షాపు, కొరియర్, కలప వ్యాపారాలు చేయడం మంచిది

**భరణి :** ఈ నక్షత్రం వారికి సంగీతం, బట్టల మిల్లులు, భవననిర్మాణం, వాహనాలు నడపటంలో ఉద్యోగాలు చేయడం మంచిది. సొంతంగా పరిశ్రమ స్థాపించటం, థియేటర్ల నిర్వహణ, హెూటల్, పశువైద్యం, గృహెూపయోగ సామాగ్రి, పాలు, రసాయనాలు, రత్నాల వ్యాపారం కలిసొస్తుంది

**కృత్తిక :** ఈ నక్షత్రం వారు రక్షణశాఖలు, రసాయన కర్మాగారాలు, అగ్ని సంబంధ కర్మాగారాల్లో ఉద్యోగం పొందుతారు. సొంతంగా అయితే టింబర్ డిపో, ఆయుధ తయారీ, భవన నిర్మాణ సామాగ్రి సరఫరా, ఎలక్ట్రికల్ షాపు నిర్వహణ కలిసొస్తాయి. వృషభ రాశికి చెందిన కృత్తిక వారికి నగల షాపు, ఫోటోగ్రఫీ, రెడీమేడ్ దుస్తులు, సాంస్కృతిక




కార్యక్రమములు నిర్వహించుట. మెడికల్ షాపు నిర్వహణ లాంటివి బాగా కలిసొస్తాయి

**రోహిణి :** ఈ నక్షత్రం వారు హెూటల్, బేకరీ, లాడ్జి, బట్టలు, ఉన్ని – నూలు, రవాణా, పార్లర్, నూనె ఫ్యాక్టరీల వ్యాపారం అయినా ఇందులో ఉద్యోగం అయినా కలిసొస్తుంది


**మృగశిర :** ఈ నక్షత్రం వారికి ఎస్టేట్లు, పురుగుల మందుల దుకాణాలు, కర్మాగారాలు, లాండ్రీలు, పొగాకు సంస్థలు, వ్యవసాయం, సినిమా థియేటర్, ఆటోమొబైల్, ఇంజనీరింగ్, బ్రాందీ షాపులు, పండ్లు పూల దుకాణాలు, తోలు వస్తువులు తయారుచేసే ఫ్యాక్టరీల్లో ఉద్యోగం, వ్యాపా రం బావుంటుంది. మిథున రాశికి చెందిన మృగశిర వారికి స్పేర్ పార్టులు, ఎలక్ట్రికల్ వస్తువులు, మందుల తయారీ, బేకరీ, టెలిఫోన్, వైర్లెస్ సమాన్లు తయారు చేసే వృత్తి వ్యాపారాలు ఎక్కువగా చేస్తారు

**ఆరుద్ర :** యాడ్ బిజినెస్, మెడికల్ షాపు, ఫైనాన్స్, టి.వి. రేడియో షాపులు, పోస్టల్ %డ% టెలిగ్రాఫ్, పురుగుమందులు, న్యూస్ పేపరు ఏజెన్సీలో పనిచేయడం మీకు శుభకరం

**పునర్వసు :** ఈ నక్షత్రానికి చెందినవారు జ్యోతిష్యం, రచనా వ్యాసంగం, పత్రికా నిర్వహణ, ఇంజనీరింగ్, కమీషన్ రంగం, విద్యాబోధన, ఇన్సూరెన్స్, పోస్టల్ శాఖ, రాయబార కార్యాలయాలు, రాజకీయాల్లో వెలుగుతారు. కర్కాటక రాశికి చెందిన పునర్వసు నక్షత్ర జాతకులు ఫైనాన్స్, దేవాలయం, మత సంబంధ వృత్తులు వైద్యం, నీటి పారుదల శాఖ, బ్యాంకులు షిప్పింగ్ ఏజెన్సీలలో ఉద్యోగ వ్యాపారాలు చేస్తారు.

**పుష్యమి నక్షత్రం :**కార్పోరేషన్, ఇంజనీర్, పెట్రోలుబంక్, బ్లడ్ బ్యాంకు, ఉన్ని షాపులు , త్రవ్వకపు సంస్థల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తారు

**ఆశ్లేష :** ఈ నక్షత్ర జాతకులు ప్రింటింగ్ ప్రెస్ , కళారంగం, లాటరీషాపులు, సినిమా థియేటర్లు , బట్టల మిల్లులు, ట్రావెల్ ఏజెన్సీ నిర్వహణ ఎక్కువగా కలిసొస్తాయి



# మార్పులు చెందుతున్న మరణశిక్షలు

**అగ్రరాజ్యంలో ఉరిశిక్ష అమలు... ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేసే మరణ శిక్షలపై ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో వ్యతిరేక స్వరాలను వినిపిస్తుంటే... మరోవైపు కఠిన శిక్షలను అమలు చేయడంలో పలు దేశాలు వెనుకంజ వేయడం లేదు. మరణ శిక్షల్లోనూ కఠినమైన పద్ధతి... నొప్పి లేకుండా ప్రాణాలను తీసే విధానలపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోని వివిధ దేశాల్లో పలు నేరాలకు అత్యంత కఠినమైన శిక్ష మరణ దండన. అయితే అంతర్జాతీయస్థాయి ముద్దాయికి విధించే శిక్షలపై ఇరుదేశాల మధ్య నెలకొన్న సత్సంబంధాలకు అనుగుణంగా అమలు పద్ధతి కొనసాగడమో... లేదా క్షమాభిక్ష పెట్టడమో జరుగుతూ ఉంటోంది. అయినా ఇప్పటికీ ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలు అవుతున్న మరణశిక్షల విధానాలేంటో... ఇప్పటి వరకూ ఎంత మంది మరణశిక్షకు బలైయ్యారో చూద్దాం...!**


ఇటీవల అమెరికాలో ఒక హత్య కేసులో నేరం రుజువైన దోషికి నైట్రోజన్ గ్యాస్ ఉపయోగించి తాజాగా మరణ శిక్షను అమలు చేశారు. ఇలా ప్రపంచంలో నైట్రోజన్ గ్యాస్‌తో మరణ శిక్ష అనుభవించిన మొదటి వ్యక్తి ఆయనే. అలబామా ప్రభుత్వం కెన్నెత్ యూజిన్ స్మిత్ అనే ఖైదీకి నైట్రోజన్ గ్యాస్‌ను వినియోగించి మరణ శిక్షను అమలు చేసింది. 1998 నాటి హత్య కేసులో కెన్నెత్ యూజిన్ స్మత్ కు అలబామా కోర్టు మరణ శిక్ష విధించింది. జపాన్‌కు చెందిన ఓ వ్యక్తికి 36 మందిని కాల్చి చంపినందుకు ఉరి శిక్ష పడింది. అనేక దేశాలు మరణ శిక్షను రద్దు చేసినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షల సంఖ్య పెరుగుతోంది.

**ఎన్నిదేశాల్లో మరణశిక్ష అమల్లో ఉంది?**

ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2022 లెక్కల ప్రకారం ప్రస్తుతం 55 దేశాల్లో మరణశిక్ష అమల్లో ఉంది. వాటిలో 9 దేశాల్లో ఎక్కువ మంది ని హత్యచేయడం, యుద్ధ నేరాలకు పాల్పడడం వంటి అతితీవ్ర నేరాలు చేసిన వారికి మరణశిక్ష విధిస్తున్నారు. మరో 23 దేశాల్లో మరణశిక్ష ఉన్నప్పటికీ, గత పదేళ్లలో ఎవరికీ మరణ దండన విధించలేదు.

**ఏటా ఎంత మందికి అమలు చేస్తున్నారు?**

మరణ శిక్షల అమల్లో చైనా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ చెబుతోంది. అయితే, మరణ శిక్షలకు సంబంధించి చైనా అధికారికంగా వివరాలు విడుదల చేయకపోవడం వల్ల ఆ సంఖ్య ఎంత ఉంటుందనేది చెప్పడం సాధ్యం కాదు. చైనాతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా 2022లో 883 మరణశిక్షలు అమలైనట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. 2017 నుంచి ఇప్పటివరకు మరణశిక్షల అమలులో ఇదే అత్యధికం. 2022లో ప్రపంచవ్యాప్తంగా 52 దేశాల్లో 2,016 మందికి మరణశిక్ష పడినట్లు ఆ సంస్థ తెలిపింది. మరణశిక్ష



అమలుకు ముందు చాలా మంది ఖైదీలు ఏళ్ల తరబడి, కొన్నిసార్లు దశాబ్దాలుగా జైళ్లలోనే గడుపుతునే ఉన్నారు. అధికారిక గణాంకాలు, మీడియా కథనాలు, మరణశిక్ష పడిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు, వారి ప్రతినిధుల నుంచి సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఈ గణాంకాలు రూపొందించింది.

**ఏయే దేశాలు ఎక్కువగా మరణ శిక్ష విధిస్తున్నాయి?**

2021లో 18 దేశాలు మరణ శిక్షలు అమలు చేస్తే, 2022లో 20 దేశాలు అమలు చేశాయి. అధిక సంఖ్యలో మరణ శిక్ష అమలు చేసిన దేశాల్లో చైనాతోపాటు ఇరాన్, సౌదీ అరేబియా, ఈజిప్ట్, అమెరికా ఉన్నాయి. 2022లో ఇరాన్ ముగ్గురికి బహిరంగంగా మరణశిక్ష అమలు చేసినట్లు ఆమ్నెస్టీ తెలిపింది. నేరాలకు పాల్పడినప్పుడు 18 ఏళ్లలోపు వయసు ఉన్న ఐదుగురికి ఇరాన్ మరణశిక్ష అమలు చేసిందని పేర్కొంది.

**ఆ 11 దేశాల్లో ఎలా ఉంది?**

ప్రపంచంలోని 11 దేశాలు ప్రతి సంవత్సరం మరణశిక్షను అమలు చేస్తున్నాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదిక ప్రధానంగా పేర్కొంది. అందులో చైనా, ఈజిప్ట్, ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, అమెరికా, వియత్నాం, యెమెన్ ఉన్నాయి.

**(మిగతా 8వ పేజీలో)**


ఉత్తర కొరియా కూడా మరణ శిక్షను ఏటా అమలు చేసే అవకాశం ఉందని ఆమ్నెస్టీ తెలిపింది. కానీ ఈ విషయాన్ని స్వతంత్రంగా ధ్రువీకరించలేదు. సౌదీ అరేబియా గత 30 ఏళ్లలో కంటే, 2022లో ఎక్కువ మందికి మరణశిక్ష అమలు చేసింది. గత కొన్నేళ్లుగా మరణశిక్ష విధించని ఐదు దేశాలు - బహ్రెయిన్, కొమొరోస్, లావోస్, నైగర్, దక్షిణ కొరియా 2022లో మరణశిక్ష విధించాయి. 2021 నుంచి అమెరికాలో మరణశిక్షల అమలు సంఖ్య పెరిగినప్పటికీ, 1999లో నమోదైన గరిష్ఠ సంఖ్య కంటే తక్కువే.

## డ్రగ్స్ నేరాల్లో ఎంత మంది?

2022లో ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ నేరాల్లో 325 మందికి మరణశిక్ష అమలు చేసినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. ఇరాన్ - 255 మందికి, సౌదీ అరేబియా - 57 మందికి, సింగపూర్ - 11 మందికి దాదాపు 20 ఏళ్ల తర్వాత సింగపూర్‌లో, 2023లో ఒక మహిళకు మరణశిక్ష అమలు చేశారు. సరిదెవి డిజామన్ అనే ఆ మహిళ 2018లో హెరాయిన్ ట్రాఫికింగ్ కేసులో దోషిగా తేలారు.

## ఎన్నిదేశాలు మరణశిక్షను రద్దు చేశాయి?

ప్రస్తుతం 112 దేశాల్లో మరణశిక్ష అమల్లో లేదు. ఇలాంటి దేశాల సంఖ్య 1991లో 48గా ఉండేది. 2022లో ఆరు దేశాలు మరణశిక్షను పూర్తిగా, లేదా పాక్షికంగా రద్దు చేశాయి. కజకిస్తాన్, పపువా న్యూ గినియా, సియెర్రా లియోన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ మరణశిక్షను పూర్తిగా రద్దు చేశాయి. అతితీవ్ర నేరాలకు మాత్రమే మరణశిక్ష అమలు చేస్తామని ఈక్వటోరియల్ గినియా, జాంబియా తెలిపాయి. హత్య, ఉగ్రవాదం వంటి అతితీవ్రమైన 11 నేరాలకు తప్పనిసరి మరణశిక్షను ఎత్తివేస్తూ 2023 ఏప్రిల్‌లో మలేషియన్ పార్లమెంట్ నిర్ణయించింది. 2023 జులైలో మరణశిక్షను పూర్తిగా రద్దు చేయాలని ఘనా పార్లమెంట్ తీర్మానించింది.



## ఏయే దేశాల్లో మరణశిక్ష ఎలా అమలవుతోంది?

2022 డేటా ప్రకారం, తలనరికి మరణశిక్షను అమలు చేసే ఏకైక దేశం సౌదీ అరేబియా. దానితోపాటు ఉరితీయడం, విషపు ఇంజెక్షన్ ఇవ్వడం, కాల్చి చంపడం వంటి పద్ధతులు కూడా అక్కడ అమల్లో ఉన్నాయి. అమెరికాలోని అలబామా స్టేట్ నైట్రోజన్ గ్యాస్ ఉపయోగించి కెన్నెత్ స్మిత్‌కు మరణశిక్ష అమలు చేసింది. అలబామాతో పాటు అమెరికాలోని మరో రెండు రాష్ట్రాలు నైట్రోజన్ గ్యాస్ వినియోగాన్ని ఆమోదించాయి. ఎందుకంటే, విషపు ఇంజెక్షన్లలో వినియోగించే మందులను సమకూర్చుకోవడం కష్టతరంగా మారింది. అమెరికాలో మరణశిక్షల అమలు తగ్గేందుకు మందుల కొరత దోహదం చేసింది.

ద

## అమెరికాలో నైట్రోజన్ గ్యాస్ తో మరణశిక్ష - వివాదంలో చిక్కుకున్న వైట్ హౌస్

ప్రపంచదేశాల్లో ఇప్పటి వరకూ మరణశిక్ష అంటే ఉరి వేయడం ద్వారానో లేదంటే నరికివేత తరహాలోనో కాదంటే విషపు ఇంజెక్షన్స్ ఇచ్చి చంపడమో జరిగాయి. కానీ ప్రపంచంలోనే తొలిసారిగా అమెరికాలో తాజాగా ఓ 58 ఏళ్ల హంతకుడికి నెట్రోజన్ గ్యాస్ ద్వారా మరణశిక్ష విధించారు. దీనిపై ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది. ఐరాస, ఐరోపా సమాఖ్య సహా పలు సంస్థలు, ప్రముఖులు ఈ తరహా మరణశిక్ష అమలు అనాగరికమంటూ తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్త చేస్తున్నాయి. అమెరికాలోని దక్షిణాది రాష్ట్రమైన అలబామాలో ఇటీవలే కెన్నెత్ స్మిత్ అనే 58 ఏళ్ల హంతకుడిని దోషిగా నిర్ధారించి మరణశిక్ష అమలు చేశారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా అమెరికాలో





ప్రయోగాత్మకంగా స్మిత్ కు మాస్క్ తగిలించి అందులో నైట్రోజన్ గ్యాస్ పంపడం ద్వారా అతన్ని అపస్మారక స్థితిలోకి తీసుకెళ్లి ఈ మరణశిక్షను విజయవంతంగా అమలు చేశారు. అంతే కాదు ఈ మరణశిక్ష అమలును వీక్షించేందుకు కెన్నెత్ స్మిత్ కుటుంబీకులు, బాధిత కుటుంబ సభ్యులు, లాయర్లను కూడా పరిమిత సంఖ్యలో అనుమతించారు. చాలా సులువుగా కేవలం 22 నిమిషాల వ్యవధిలో కెన్నెత్ స్మిత్ నైట్రోజన్ గ్యాస్ మరణశిక్షతో ప్రాణాలు కోల్పోయాడు. కానీ ఇప్పుడు దీన్ని అమలు చేసిన అమెరికా మాత్రం ప్రపంచం దృష్టిలో దోషిగా నిలబడింది. స్వదేశంలోనే ఈ మరణదండనపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితితో పాటు ఐరోపా దేశాల సమాఖ్య ఈయూ కూడా అమెరికా తీరును ఖండించాయి. ఈ ఖండనలు, నిరసనలు ఏ స్థాయిలో ఉన్నాయంటే స్వయంగా వైట్ హౌస్ ఈ నైట్రోజన్ గ్యాస్ మరణశిక్ష తమను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని, ఇది క్రూరంగానే ఉందని అంగీకరించింది. అమెరికాలో తాజాగా రెండు మరణశిక్షలు ఇంజెక్షన్ ద్వారా అమలు చేశారు. కానీ ప్రస్తుతం నైట్రోజన్ మరణశిక్షను అమలు చేసిన అలబామాతో పాటు మరో రెండు రాష్ట్రాలు ఓక్లహోమా, మిస్సిసిపీ మాత్రం ఈ తరహా విధానాన్ని ఆమోదించాయి. తాజాగా జరిగిన నైట్రోజన్ మరణశిక్ష అమలును అలబామా అటార్నీ జనరల్ స్టీవ్ మార్షల్ సమర్థించుకున్నారు. ఇది పూర్తిగా ప్రొఫెషనల్ పద్ధతిలో జరిగిందన్నారు.

## అలబామా నైట్రోజన్ వాయువును ఉపయోగించి ఒక వ్యక్తిని ఎందుకు ఉరితీసింది?

అలబామాలోని అధికారులు నైట్రోజన్ వాయువును ఎందుకు ఉపయోగించారు ? అది ఎందుకు వివాదాస్పదమైంది? కెన్నెత్ యూజీన్ స్మిత్ ను వాస్తవానికి నవంబర్ 2022లో ప్రాణాంతకమైన మందులతో మరణశిక్ష విధించాలని నిర్ణయించారు. జైలు సిబ్బంది ఒక ఇంట్రావీనస్ లైన్‌ను చొప్పించారు. అయితే ప్రాణాంతక ఇంజెక్షన్‌ను ఇవ్వడానికి రెండు లైన్లు అవసరం. రెండవ %×ఎ%ను చొప్పించడానికి వారు ఒక గంట పాటు పోరాడిన తర్వాత, ఉరిశిక్ష రద్దు చేశారు. కానీ స్మిత్ - 1988లో ఒక బోధకుని భార్యను కిరాయికి చంపినందుకు దోషిగా నిర్ధారించారు. చివరికి నైట్రోజన్ వాయువును ఉపయోగించి మరణశిక్షను అమలు చేశారు. ఇప్పుడు ఇది వివాదాస్పద పద్ధతి అయ్యింది. యునైటెడ్ స్టేట్స్‌లో మునుపెన్నడూ ఇటువంటి విధానాన్ని అమలు చేయలేదు. మరణశిక్ష కాలక్రమేణా తక్కువ ప్రజాదరణ పొందినప్పటికీ - దోషులుగా తేలిన నేరస్థులను ఉరితీసేందుకు సరికొత్త మార్గాల కోసం చేస్తున్న అన్వేషణలో ఇదో తాజా అంశంగా కనిపిస్తోంది.

## ప్రాణాంతక ఇంజెక్షన్‌తో సమస్యలు

అమెరికా రాష్ట్రాలలో ఇప్పటికీ మరణశిక్ష చట్టాలను అధికశాతమే కలిగి ఉన్నాయి. కానీ శిక్షల అమలు పద్ధతులు మాత్రం మారుతూ ఉంటాయి. కానీ కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ ఉరి, ఫైరింగ్ స్క్వాడ్ లేదా ఎలక్ట్రిక్ కుర్చీ ద్వారా మరణదండన విధానాన్ని అమలు చేయడానికి అనుమతిస్తాయి. మరణశిక్షల సమాచార కేంద్రం (%ఞూ×జ%) ప్రకారం, ఉరిశిక్షలు ఎలా అమలు జరుగుతున్నాయన్న విషయంలో విమర్శించేందుకు సిద్ధమైన ఓ లాభాపేక్షలేని సంస్థ, "క్రూరమైన, అసాధారణమైన శిక్షలపై అమెరికా రాజ్యాంగంలో ఇప్పటికీ నిషేధాన్ని ఉల్లంఘించే పద్ధతి కనుగొనబడలేదు, అయినప్పటికీ కొన్ని రాష్ట్ర న్యాయస్థానాలు మాత్రం కొన్ని మరణశిక్ష పద్ధతులను నిషేధించాయి. అయితే, ఇటీవలి దశాబ్దాల కాలంలో చాలా రాష్ట్రాలు ప్రాణాంతకమైన ఇంజెక్షన్ ద్వారా విధించే శిక్షలను ఏకీభవించాయి. ఇంట్రావీనస్ డ్రగ్స్ ద్వారా ఉపశమనాన్ని కలిగించి, దోషిని చంపే విధానం కూడా ప్రధాన అమలు పద్ధతిలో ఉంది. 1982లో ఒక నేరస్థుడిని ప్రాణాంతక ఇంజెక్షన్‌తో ఉరితీసిన మొదటి రాష్ట్రం టెక్సాస్. గత సంవత్సరం, అమెరికాలో 24 మందిని ఉరితీశారు.

(మిగతా 9వ పేజీలో)



(8వ పేజీ తరువాయి)

వీరిలో చాలా మంది ఫ్లోరిడా మరియు టెక్సాస్ నగరాలకు చెందిన వారే ఉన్నారు. వీరందరికీ ప్రాణాంతక ఇంజెక్షన్ ద్వారా మరణశిక్షలను అమలు చేశారు. అయితే, ఈ ప్రక్రియ ఎప్పుడూ సూటిగా ఉండదు. స్మిత్ యొక్క మునుపటి ఉరిశిక్ష అమలుకు చాలా నెలల ముందు, అలబామా అధికారులు మరణశిక్షను మరొక ఖైదీ అలాన్ మిల్లర్‌ను కూడా ఐవి సూదిని చొప్పించడంలో ఇబ్బందుల కారణంగా మరణశిక్ష విధించడంలో విఫలమయ్యారు. అలాగే ఇతర ప్రాణాంతక ఇంజెక్షన్ ద్వారా కూడా మరణశిక్ష అమలులు కాలేదు. అగ్రరాజ్యంలోని పలు రాష్ట్రాలు ఇటీవల ప్రాణాంతక ఇంజెక్షన్ మందులను పొందడంలో పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కొన్ని సందర్భాల్లో, ఔషధ తయారీదారులు వాటిని విక్రయించలేరు సరికదా... ఇకపై వాటిని ఉత్పత్తి చేయడానికి కూడా సిద్ధంగా లేరు. దీనికి ప్రధానమైన కారణం యునైటెడ్ కింగ్‌డమ్ (%ఖఖ%), యూరోపియన్ యూనియన్ 2011లో రసాయనాల ఎగుమతులను నిషేధించాయి. ఐదు సంవత్సరాల తర్వాత అమెరికన్ డ్రగ్స్ దిగ్గజం ఫైజర్, ప్రాణాంతక ఇంజక్షన్ ఔషధాల తయారీలో బహిరంగ మార్కెట్‌లో కీలక భూమిక పోషిస్తున్న ఈ సంస్థ ఇకపై ప్రాణంతక ఇంజక్షన్స్‌ను తయారు చేసి విక్రయించబోమని తేల్చి చెప్పింది. దీని ఫలితంగా ఖైదీలను ఉరితీయడానికి రాష్ట్రాలు ఇతర మార్గాల కోసం ప్రయత్నిస్తున్నాయి. ఉదాహరణకు, టెక్సాస్, వారి స్వంత మందులను మిక్స్ చేసే ప్రైవేట్ "కాంపౌండింగ్ ఫార్మసీల" రహస్య జాబితా నుండి ప్రాణాంతక రసాయనాల అనుమతి పొందింది.

**నైట్రోజన్ హైపోక్సియా అంటే ఏమిటి...?**

దోషి కెన్నెత్ స్మిత్ ముఖానికి మాస్క్ కట్టి, స్వచ్ఛమైన నైట్రోజన్ వాయువును జైలు అధికారులు అందించారు. వాయువు విషపూరితమైనది కాదు. భూమి యొక్క వాతావరణంలో మూడు వంతుల కంటే ఎక్కువ నైట్రోజన్ ఉంటుంది. కానీ స్వచ్ఛమైన సాంద్రీకృత రూపంలో, గ్యాస్‌ను పీల్చడం వల్ల మెదడుకు ప్రసారం అయ్యే ఆక్సిజన్ ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ ప్రక్రియను లినైట్రోజన్ హైపోక్సియాలి అని పిలుస్తారు. 2018లో అలబామాతో సహా మూడు రాష్ట్రాలు మరణ శిక్షలకు నైట్రోజన్ వాయువును ఉపయోగించడాన్ని ఆమోదించాయి. ఆ తరువాత వివిధ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంది.

**ఎందుకు వివాదాస్పదమైంది?**

కెన్నెత్ స్మిత్ ను ఉరితీయడానికి ముందు కూడా ఈ ప్రక్రియ పలు విమర్శకులకు దారి తీసింది. "ఇది ఒక ప్రయోగాత్మక ప్రక్రియ" అని అమెరికన్ కాలేజ్ ఆఫ్ కరెక్షనల్ ఫిజిషియన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ జెఫ్ కెల్లర్ మాట్లాడుతూ చాలా విషయాలు తప్పు కావచ్చు అని వ్యాఖ్యానించారు. అలాగే ఫోర్డ్‌హామ్ లా స్కూల్‌లోని క్రిమినాలజిస్ట్, మరణశిక్ష పద్ధతులపై పరిశోధనలో నిపుణురాలు , డెబోరా డెన్నో ఈ ప్రక్రియ ఎటువంటి నొప్పిలేనిది అని అంటూనే ఇక్కడ నేను ఒక విషయాన్ని నొక్కి చెప్పాలి. ఈ విధానం అది సిద్ధాంతంలో ఉంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారామె. ఈ ముసుగులు సాధారణంగా వ్యక్తులకు సరిపోవు అన్న ఆమె, అవి గాలి చొరబడవు, గాలి లోపలికి వచ్చే వీలే లేదన్నారు. శిక్ష అమలులో స్మిత్ వాంతులు ప్రారంభించి ఉండవచ్చు లేదా మెదడు దెబ్బతినడంతో ఉరితీయడానికి ప్రయత్నించి బయటపడి ఉండవచ్చునని డెబోరా డెన్నో వ్యాఖ్యానించారు. మరణ శిక్ష పద్ధతి యొక్క ప్రతిపాదకులు విమర్శలను తిరస్కరించారు. పారిశ్రామిక ప్రమాదాలలో సంభవించే నైట్రోజన్ హైపోక్సియా యొక్క ఉదాహరణలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాధితులకు ఏమి జరుగుతుందో స్పష్టంగా తెలియదన్నారు డాక్టర్ డెబోరా డెన్నో. ఒక్లహోమా చట్టసభ సభ్యుల కోసం రూపొందించిన ఒక అధ్యయనంలో నత్రజని వాయువు అమలును అనుమతించాలా వద్దా అనే దానిపై పరిశోధనను ఉదహరించింది. ఇది "ఆక్సిజన్ లేకుండా, స్వచ్ఛమైన నత్రజని యొక్క 12 శ్వాసలను మాత్రమే పీల్చడం వలన అకస్మాత్తుగా స్పృహ కోల్పోవచ్చు అని నిర్ధారించారు. అలబామా స్టేట్ అటార్నీ జనరల్ స్టీవ్ మార్షల్ నైట్రోజన్ వాయువును ఉపయోగించి, మరణశిక్షను అమలు చేయడం అనేది బహుశా అత్యంత మానవీయమైన అమలు పద్ధతి" అని పేర్కొన్నారు. స్మిత్ ఉరితీతకు కొంతమంది సాక్షులు, మాట్లాడుతూ అతను సెకన్లలో స్పృహ కోల్పోలేదని, స్మిత్ చాలా నిమిషాల పాటు వాయువును పీల్చాడని, చివరకు లొంగిపోయే ముందు అన్ని సమయాలలో కొట్టాడని చెప్పారు.

**మరణ శిక్షలపై ప్రజల ఆగ్రహంతో తగ్గిన శిక్షలు**

కెన్నెత్ స్మిత్ ఉరితీతపై ప్రపంచం యావత్తు దృష్టి సారించింది, ఎందుకంటే అమెరికాలో చాలా వరకు మరణశిక్షల అమలుపై ప్రజలు తీవ్రస్థాయిలో స్పందిచడంతో ఉరిశిక్షల సంఖ్య 1999లో 98 గరిష్ట స్థాయిలో ఉంటే అవి ఇప్పుడు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. తక్కువ మరణశిక్షలు అమలు చేయడమే కాకుండా, గత దశాబ్దంలో కేవలం 10 మంది ఖైదీలను మాత్రమే ఉరితీశారు. అగ్రరాజ్యమైన అమెరికాలోని తక్కువ రాష్ట్రాల్లో మరణశిక్షలను స్వల్ప సంఖ్యలోనే విధించబడుతున్నాయి. ఏది ఏమైనా అమెరికాలో నైట్రోజన్ గ్యాస్ తో మరణశిక్షను అమలు చేయడంతో వైట్ హౌస్ చుట్టూ ఇప్పుడు వివాదాలు చుట్టుముడుతున్నాయి.

వి.వి.వెంకటేశ్వరరావు, : 6300866637.



# పెళ్లిలో జీలకర్ర బెల్లం పెట్టడం వెనుక



ఇప్పుడంటే అమ్మాయి, అబ్బాయి పెళ్లి చూపులు అయినప్పటీ నుంచి మాట్లాడుకుంటున్నారు. ఒకప్పుడు అయితే మాట్లాడుకోవడం కాదు కదా.. కనీసం చూసేవారు కూడా కాదు. ఫలానా వాళ్ల అబ్బాయికి అమ్మాయికి పెళ్లి కుదిరింది అంటే.. వధూవరులు ఒకరినొకరు పెళ్లిపీటలపైనే చూసుకునేవారు. అప్పటి వరకూ మాటలు కాదు కదా.. కనీసం చూపులు కూడా ఉండవు. పెళ్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన ఘట్టం. ఈ కార్యక్రమాన్ని చాలా వైభవంగా నిర్వహించుకుంటారు.

పెళ్లిలో నిర్వహించే ఒక్కో కార్యక్రమం పెళ్లి చేసుకోబోయే జంట జీవితాలతో ముడిపడి ఉంటుంది. అందుకే దీనిని చాలా జాగ్రత్తగా నిర్వహించేవారు. అందుకే పెళ్లి పనులు ప్రారంభం నుంచి ముగింపు వరకు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు. పెళ్లిలో అతి ముఖ్యమైన కార్యక్రమం జీలకర్ర, బెల్లం ఒకరి తలపై మరొకరు పెట్టడం. ఇలా పెట్టడంతో దాదాపు సగం పెళ్లి పూర్తయినట్లుగా భావిస్తారు. అయితే ఇలా జీలకర్ర బెల్లం పెట్టడానికి కారణం ఏంటో తెలుసా..?

ఒకప్పుడు పెళ్లి చేసుకుబోయే వారు ఒకరి మొహాలు ఒకరు చూసుకునేవారు కాదు. పెద్దలు ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించేవారు. మండపంలోనూ పెళ్లి కూతురు, పెళ్లి కొడుకు మధ్యలో వస్త్రాన్ని పట్టుకుని నిల్చుంటారు. జీలకర్ర-బెల్లం పెట్టిన తర్వాతనే వస్త్రాన్ని తొలగిస్తారు.

ఈ సమయంలో ఒకరి కనుబొమ్మల మధ్య భాగాన్ని మరొకరు చూడాలని చెబుతూ వస్త్రాన్ని తొలిగిస్తారు. పెళ్లి కూతురు, పెళ్లి కొడుకు స్పర్శ, చూపు శుభప్రదంగా ఉండేందుకు ఈ నియమం పెట్టారు. అప్పటి వరకు శరీరంలో ఉన్న ఉష్ణోగ్రతను తొలగించడానికి దీనిని ఇలా పెడతారు.

జీలకర్ర, బెల్లానికి వేర్వేరు లక్షణాలు ఉంటాయి. బెల్లం కరిగిపోయే గుణం కలిగి ఉంటుంది. జీలకర్ర తన రూపంలో ఎటువంటి మార్పు లేకుండా అంటిపెట్టుకుని ఉంటుంది. ఒకరిలో ఒకరు కరిగిపోతూనే ఎవరి అస్థిత్వాన్ని వారు నిలుపుకోవాలనీ.. ఈ రెండు పదార్థాల కలయిక వెనుకున్న అర్థం.

వైద్యశాస్త్రం ప్రకారం.. జీలకర్ర, బెల్లం కలిపి తీసుకుంటే ఎన్నో రకాల సమస్యలు తీరిపోతాయట. ఒంటికి చలవచేయడం, రక్తహీనతని తగ్గించడంలో జీలకర్ర- బెల్లం ప్రధానపాత్ర పోషిస్తాయి. భార్య, భర్త ఇద్దరు ఎలాంటి సమస్యను అయినా అధిగమించాలనే సూచన ఇందులో ఉంది. జీలకర్ర, బెల్లం కలిపి ఉంచడం వల్ల శక్తి ఉద్భవిస్తుందని కొందరు నమ్ముతారు. అంతేకాకుండా మనిషి అత్యున్నత స్థితిని సూచించే రెండు చక్రాలను మేల్కొలిపే ప్రయత్నంలో జీలకర్ర, బెల్లం పెడతారు. యోగశాస్త్రం ప్రకారం ఈ ఘట్టాన్ని నిర్వహిస్తారు. ఇలా ఏర్పడిన అనుబంధం జీవితకాలం నిల్చిపోతుందని నమ్మకం.

సుహాస్ కెరీర్ షార్ట్ ఫిల్మ్స్ నుంచి మొదలైంది. తర్వాత సినిమాల్లోకి వచ్చారు. తొలుత హీరో స్నేహితుడిగా కొన్ని సినిమాలు చేశారు. 'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్'తో హీరోగా విజయాలు అందుకున్నారు. మధ్యలో 'హిట్: ది సెకండ్ కేస్'లో విలన్ రోల్ చేశారు. సుహాస్ హీరోగా నటించిన తాజా సినిమా 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'. శివాని నాగ రం హీరోయిన్. శరణ్య ప్రదీప్, నితిన్ ప్రసన్న, 'పుష్ప' ఫేమ్ జగదీశ్ ప్రతా ప్ బండారి ప్రధాన పాత్రల్లో నటించారు.



**కథ:** మల్లిగాడు (సుహాస్), పద్మ (శరణ్య ప్రదీప్) కవలలు. తండ్రికి సెలూన్ షాప్ ఉంది. పద్మ స్కూల్ టీచర్ అయితే... అంబాజీపేట మ్యారేజీ బ్యాండు ట్రూప్ మెంబర్ మల్లి. కొబ్బరికాయ, సిమెంట్ వ్యాపారాలతో పాటు ఎక్కువ వడ్డీకి అప్పులు ఇస్తుంటాడు వెంకట బాబు (నితిన్ ప్రసన్న). ఆయన చెప్పడంతో పద్మ ఉద్యోగం పర్మినెంట్ అయ్యిందని, ప్రతి ఆదివారం ఆయన దగ్గరకు వెళ్లి వ్యాపారాలకు సంబంధించిన లెక్కలు రాస్తుండటంతో వాళ్లిద్దరి మధ్య అక్రమ సంబంధం ఉందని ఊరిలో పుకారు పుడుతుంది. ఇదిలా ఉండగా... తరగతి గదుల్లో సిమెంట్ బస్తాలు వేయవద్దని చెప్పడంతో పద్మ, వెంకట బాబు తమ్ముడు శ్రీను బాబు (వినయ్ మహాదేవ్) మధ్య గొడవ అవుతుంది. ఆ గొడవకు తోడు చెల్లెలు లక్ష్మి (శివాని నాగరం), మల్లి ప్రేమలో ఉన్న సంగతి వెంకట బాబుకు తెలుస్తుంది. మల్లి, పద్మ తమకంటే తక్కువ మనుషులని వాళ్లను ముట్టుకోవడానికి ఆలోచించే వెంకట బాబు... పద్మను ఒంటరిగా తరగతి గదికి పిలిచి అవమానిస్తాడు. అక్కకు జరిగిన అవమానం తెలిసిన సుహాస్ ఏం చేశాడు? అసలు పద్మను వెంకట బాబు ఏం చేశాడు? మల్లికి ఎందుకు గుండు కొట్టాడు? ఈ గొడవలో ఊరి జనాలు ఎవరి వైపు నిలబడ్డారు? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ:** మనుషుల మధ్య అంతరాలు, కులాల గొడవలు, అణచివేత నేపథ్యంలో తమిళంలో రా & రస్టిక్ సినిమాలు వస్తున్నాయి. పా రంజిత్, వెట్రిమారన్, మారి సెల్వరాజ్ వంటి దర్శకులు తీసే సినిమాలకు మన తెలుగులోనూ అభిమానులు ఉన్నారు. టాలీవుడ్‌లో అటువంటి సినిమాలు రావా? అంటే... 'రంగస్థలం', 'పలాస' వంటివి కనిపిస్తాయి. ఆ కోవలో వచ్చిన మరో సినిమా 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'.

సినిమా ప్రారంభం సాదాసీదాగా ఉంటుంది. విశ్రాంతి ముందు వరకు ప్రేమకథే. కాసేపటిలో ఇంటర్వెల్ కార్డు పడుతుందనగా... ఒక్కసారిగా టర్న్ తీసుకుంది. ఆ తర్వాత ఎమోషనల్ రోలర్ కోస్టర్ రైడ్ అందిస్తుంది. తెలుగుకు 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' కొత్త. తమిళ సినిమా తరహా కథను కమర్షియల్ అంశాలతో చెప్పే ప్రయత్నం చేశారు దర్శకుడు దుష్యంత్ కటికినేని. ఫస్టాఫ్ ప్రేమ కథ కొత్తగా కనిపించదు. కానీ, కామెడీ వర్కవుట్ అయ్యింది. ప్రీ ఇంటర్వెల్ నుంచి ప్రీ క్లైమాక్స్ వరకు ఆసక్తిగా చూసేలా తీశారు. రైటింగ్ బావుంది. సంభాషణల్లో కొన్ని ఆలోచింపజేసేలా ఉన్నాయి. శరణ్య, గాయత్రి భార్గవి మధ్య సన్నివేశం అందుకు ఉదాహరణ. కులం తక్కువ అని కొందర్ని ఎలా చూస్తారనేది క్లుప్తంగా చెప్పారు.

కులాల పేర్లు అసలు ప్రస్తావించలేదు. కానీ, కులాల మధ్య అంతరాన్ని తెరపై స్పష్టంగా చూపించారు. అయితే... అక్కా తమ్ముళ్ల మధ్య అనుబంధాన్ని మరింత ఆవిష్కరిస్తే బావుండేది. తమిళ దర్శకుల తరహాలో పూర్తిగా సహజంగా తీయలేదు. కొన్ని సన్నివేశాల్లో కమర్షియాలిటీ కాస్త ఇబ్బంది పెట్టింది. ముఖ్యంగా క్లైమాక్స్. అది వాస్తవానికి కాస్త దూరంగా అనిపిస్తుంది. కథ నుంచి పక్కకు వెళ్లలేదు. దాంతో కొన్ని సీన్లు, స్క్రీన్ ప్లే ఊహించడం కష్టం ఏమీ కాదు. అయితే, నటీనటులతో పాటు సాంకేతిక నిపుణుల ప్రతిభను పూర్తిస్థాయిలో రాబట్టుకున్నారు దుష్యంత్.

శేఖర్ చంద్ర సంగీతం సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్ పాయింట్. పాటలతో పాటు నేపథ్య సంగీతం బావుంది. అలాగే, సినిమాటోగ్రఫీ & ఎడిటింగ్ కూడా! నిర్మాతలు ఖర్చు బాగా చేశారు. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది.

మల్లిగాడు పాత్రకు సుహాస్ పడిన కష్టం తెరపై కనిపిస్తుంది. గుండు కొట్టించుకుని ఆ పాత్రను ఎంతగా ప్రేమించినదీ చెప్పారు. నటనలోనూ ఆ ప్రేమ చూపించారు. తొలుత సాదాసీదా యువకుడిగా, ప్రేమికుడిగా సహజంగా నటించారు. తర్వాత అక్క కోసం ఎంత దూరమైనా వెళ్లే తమ్ముడిగా ఇంటెన్స్ యాక్టింగ్ చేశారు.

శరణ్య ప్రదీప్ నటనకు విజిల్స్, క్లాప్స్ గ్యారెంటీ. ముఖ్యంగా సెకండాఫ్‌లో పోలీస్ స్టేషన్ సీన్ గూస్ బంప్స్ ఇస్తుంది. శరణ్య పవర్ హౌస్ లాంటి పెర్ఫార్మర్. ఆమె పొటెన్షియల్ ఈ స్థాయిలో ఆవిష్కరించే రోల్ ఇప్పటి వరకు రాలేదు. ఒక దశలో సినిమాకు అసలైన హీరో శరణ్య అనిపిస్తుంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో మరో పవర్ హౌస్, టాలెంటెడ్ ఆర్టిస్ట్ నితిన్ ప్రసన్న. వెంకట బాబు పాత్రకు ప్రాణం పోశారు. ఆయన బదులు మరొకర్ని ఆ పాత్రలో ఊహించుకోలేం.

శివాని నాగరం క్యూట్ లుక్స్, ఇంప్రెసివ్ నటనతో ఆకట్టుకున్నారు. ప్రామిసింగ్ హీరోయిన్స్ లిస్టులో ఆమె పేరు యాడ్ చేయవచ్చు. బ్రేకప్ సీన్ బాగా చేశారు. దాంతో ఎమోషనల్ సీన్స్ బాగా చేయగలనని ప్రూవ్ చేశారు. 'పుష్ప' ఫేమ్ జగదీశ్ మరోసారి మంచి నటనతో ఆకట్టుకున్నారు. గోపరాజు రమణ, సురభి ప్రభావతి, కిట్టయ్య తదితరులు తమ తమ పాత్రల పరిధి మేరకు చేశారు.

సాధారణ ప్రేమ కథగా మొదలైన 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'... ఎమోషనల్ హై ఇచ్చి థియేటర్ల నుంచి ఇంటికి పంపిస్తుంది. మనిషిని మనిషిగా చూడాలని, గౌరవం ఇవ్వాలని సందేశం ఇస్తుంది. కథ, సందేశం పక్కన పెడితే... శేఖర్ చంద్ర సాంగ్స్ & ఆర్ఆర్ సూపర్బ్. సుహాస్, శరణ్య ప్రదీప్, నితిన్ ప్రసన్న అద్భుతంగా నటించారు.

---

లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్'. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' ఫేమ్, 'బిగ్ బాస్ 4' విన్నర్ అభిజీత్ ఆమెకు జంటగా నటించారు. అభిజ్ఞ, హర్షవర్ధన్, ఝాన్సీ, మహేష్ విట్టా, సునైనా ఇతర ప్రధాన తారాగణం. 'స్కై ల్యాబ్' ఫేమ్ విశ్వక్ ఖండేరావు దర్శకత్వం వహించారు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరీస్ ఎలా ఉందంటే...



**కథ:**

లావణ్య రావు (లావణ్య త్రిపాఠి) స్వచ్ఛ భారత్‌కి బ్రాండ్ అంబాసిడర్ లాంటి అమ్మాయి. ఆమెకు క్లీనింగ్ అంటే చాలా ఇష్టం. కాదు.. కాదు... ఆమెకు ఓసీడీ. బాయ్ ఫ్రెండ్ ప్రపోజ్ చేస్తుంటే... స్విమ్మింగ్ పూల్ క్లీన్ చేసే రకం. దాంతో అతడు బ్రేకప్ చెప్పి వెళ్లిపోయాడు. ఆ టైంలో ప్రమోషన్ వస్తే హైదరాబాద్ షిఫ్ట్ అవుతుంది. ఆమె ఫ్లాట్‌లో వంట చేయడానికి పని అమ్మాయి జ్యోతి (అభిజ్ఞ) వస్తుంది. లావణ్య గేటెడ్ కమ్యూనిటీలో రోహిత్ (అభిజీత్) ఫ్లాట్‌లో కూడా జ్యోతి పని చేస్తుంటుంది. కరోనా, క్వారంటైన్ కారణంగా తాను పనికి రాలేనని చెబుతుంది. ఆ విషయం రోహిత్‌కు చెప్పమని రిక్వెస్ట్ చేస్తుంది.

ఫ్లాట్‌కు వచ్చిన లావణ్యను చూసి పని మనిషి అని, జ్యోతి మరొకర్ని పంపిందని భావిస్తాడు రోహిత్. లావణ్య అసలు విషయం చెబుదామని అనుకున్నా... ఫ్లాట్ అంతా చిందరవందరగా ఉండటం చూసి క్లీన్ చేస్తుంది. ప్రతి రోజూ ఈ ప్రాసెస్ కంటిన్యూ అవుతూ వస్తుంది. తన పేరు లక్ష్మి అని చెబుతుంది. లక్ష్మీ అలియాస్ లావణ్యను చూసి రోహిత్ ప్రేమలో పడతాడు. ఆమె కోసం జ్యోతిని పనిలోంచి తీసేస్తాడు. అతడికి కుకింగ్ అంటే ఇష్టం. ప్రతి రోజూ లక్ష్మికి ఇష్టమైనవి వండి పెడుతూ ఉంటాడు. తన ఇంటికి పని మనిషిగా వచ్చేది లక్ష్మి కాదని, లావణ్య అని రోహిత్ తెలుసుకున్నాడా? లేదా? ఆమెకు తన ప్రేమ విషయం చెప్పాడా? లేదా? రోహిత్ మీద లావణ్య అభిప్రాయం ఏంటి? అతనికి తన అసలు పేరు ఎందుకు చెప్పలేదు? చివరికి ఏమైంది? అనేది వెబ్ సిరీస్ చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ:**

'మిస్ పర్ఫెక్ట్' కాన్సెప్ట్ గురించి క్లుప్తంగా చెప్పాలంటే... తాను ప్రేమించిన అమ్మాయి పని మనిషి కాదని, పెద్ద ఉద్యోగం చేస్తుందని అని తెలిశాక అబ్బాయి ఏం చేశాడు? ఎలా రియాక్ట్ అయ్యాడు? అనేది సిరీస్. ఆ అమ్మాయికి ఓసీడీ అంటూ షుగర్ కోటింగ్ ఇచ్చారు. ఈ తరహా కథల్లో సిట్యువేషనల్ కామెడీ ఎంత బాగా వర్కవుట్ అయితే చూసే జనాలు అంత ఎంజాయ్ చేస్తారు. మరి, 'మిస్ పర్ఫెక్ట్'లో కామెడీ అలా కుదిరిందా? అంటే 'లేదు' అని చెప్పాలి.

తెలుగు ప్రేక్షకులకు ఓసీడీ కథ కొత్త కాదు. 'మహానుభావుడు' చూశారు. అందులో హీరో క్యారెక్టరైజేషన్, సీన్లు చూసి థ్రిల్ ఫీలయ్యారు. నవ్వుకున్నారు. 'మిస్ పర్ఫెక్ట్' సిరీస్ మొత్తం మీద అలా ఎంజాయ్ చేసే సీన్ ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. ఏదో ఒక రోజు లావణ్య గురించి నిజం తెలుస్తుందని ప్రేక్షకుడికి తెలుసు. తెలిసిన రోజు ఏం జరుగుతుంది? అనేది క్యూరియాసిటీ పాయింట్. దాని కోసం చివరి ఎపిసోడ్ వరకు వెయిట్ చేయాలి. అప్పటి వరకు కామెడీతో సిరీస్ లాగించడంలో దర్శక రచయితలు సక్సెస్ కాలేదు. మధ్యలో ఓల్డ్ ఏజ్ లవ్ ట్రాక్ అంత కన్విన్సింగ్‌గా లేదు.

లావణ్య క్యారెక్టరైజేషన్ బాగా డిజైన్ చేశారు. అయితే, అందుకు తగ్గ సన్నివేశాలు రాసుకోలేదు. ఆ క్యారెక్టరైజేషన్ పట్టుకుని మాంచి కామెడీ సీన్లు రాసుంటే లేడీ 'మహాన-ుభావుడు' అయ్యేది. సింగర్ కావాలని ఇంట్లో నుంచి హైదరాబాద్ వచ్చిన పని మనిషి క్యారెక్టర్ గానీ, మీమర్ కావాలని అతని తమ్ముడు చేసే ప్రయత్నం గానీ నవ్వించలేదు. రైటింగ్ ఫెయిల్యూర్ వల్ల ఏదీ ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదు. ఫోర్స్డ్ ఎమోషన్స్ అంతా!

'మిస్ పర్ఫెక్ట్'లో పర్ఫెక్షన్ కోసం ప్రయత్నించిన క్రెడిట్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్ విహారికి దక్కుతుంది. సిరీస్ అని లైట్ తీసుకోకుండా మంచి మెలోడీ పాటలు కంపోజ్ చేశారు. నేపథ్య సంగీతం కూడా బావుంది. సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ డిజైన్ ఓకే. 'మిస్ పర్ఫెక్ట్'లో హీరో హీరోయిన్లు అభిజీత్, లావణ్య త్రిపాఠి సైతం పర్ఫెక్షన్ కోసం ప్రయత్నించారు. తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. ఇద్దరి స్టైలింగ్ బావుంది. హర్షవర్ధన్, ఝాన్సీ క్యారెక్టర్లు పరిమితమే. అభిజ్ఞ, మహేష్ విట్టాతో పాటు మిగతా నటీనటులు తమ పరిధి మేరకు చేశారు.

కథ కథనాల్లో, కామెడీలో, నెక్స్ట్ ఏంటి? అని క్యూరియాసిటీ క్రియేట్ చేయడంలో 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ 'పర్ఫెక్షన్' అనే పదానికి దూరంలో ఉంది. సిరీస్ కంటే ట్రైలర్ చాలా బావుంది. లావణ్య త్రిపాఠి, అభిజీత్ అభిమానులకు నచ్చుతుంది ఏమో!? కాంటెక్స్ట్ అర్థం కాకుండా క్లాప్స్ కొట్టే ఓపిక ఉన్నవాళ్లకు కూడా!!

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :

స్వర్ణకంకణ సన్మానిత, జ్యోతిష్య చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా॥ఈడ్పుగంటి పద్మజారాణి



91 9849250852,

91 7506976164

padma.suryapaper@gmail.com


# 4.2.2024 నుంచి 10.2.2024 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ అవసరము. ఆకస్మిక ఖర్చులు అధికంగా ఉంటాయి. ముఖ్యమైన విషయాలలో ప్రయాణాలలో వాయిదాలకి అవకాశం ఉంది. తోబుట్టువులతో ఆత్మీయులతో విభేదాలు రాకుండా వీలైనంత వరకూ మౌనం పాటించట మేలు. ప్రయాణాలలో చికాకులు, నూతన వ్యక్తుల పరిచయాలు ఇబ్బంది కలిగించినప్పటికీ ఆత్మ బలముతో వాటిని జయిస్తారు. వారం మధ్యలో గురువులని పెద్దలని కలిసి ఆశీర్వచనం తీసుకుంటారు. ఆధ్యాత్మిక క్షేత్ర పర్యటన ఆనందాన్నిస్తుంది. భాగస్వామికి ఆరోగ్యపరంగా శ్రద్ధ తీసుకుంటారు. ఆగిన పనులు ముందుకు సాగుతాయి. వారం చివరిలోఆత్మీయ మిత్రుల సహకారాన్ని కోరుకుంటారు. ఖరీదైన వాహన కొనుగోలు కొరకు చేయు ప్రయత్నాలు ముందుకు వెళతాయి



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు వ్యక్తిగత శ్రద్ధ, రోగనిరోధక శక్తి పెరుగుతాయి. అభివృద్ధి కొరకు ఎంతోకాలంగా ఆలోచిస్తున్నా అంశాలలో జీవిత భాగస్వామితో అనుకూలమైన చర్చలు చేస్తారు. పాత బాకీలు వసూలు అవుతాయి. పనులలో ఆలస్యాలుఆటంకాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత విభేదాలు రాకుండా సంయమనం పాటించాలి. కుటుంబ వ్యక్తుల కలయిక ఆహ్లాదకరంగా ఉంటుంది ఆత్మీయ సోదర వర్గం సహకారం అనుకూలంగా ఉంటుంది. మధ్యలోమాటల విషయంలో కంటి విషయంలో జాగ్రత్తలు అవసరం. ఉన్నది ఉన్నట్లు మాట్లాడటం వల్ల ఇతరులు అపార్థం చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. ప్రయాణాలలో జాగ్రత్తల అవసరము. ఇష్టదేవత దేవాలయ సందర్శన మంచిది.



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఇంతకు ముందు రుణములు తీసుకున్న వారి చెల్లిస్తారు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. సంతానముతో, ఆత్మీయ వ్యక్తులతో ఆహ్లాదకరంగా గడుపుతారు. ఉన్నత వ్యక్తులని కలుస్తారు. వారి ఆశీస్సులు తీసుకుంటారు. మీ ఆలోచనలు బాగుంటాయి సృజనాత్మకత బాగుంటుంది. అనుకున్న విషయాలు సత్ఫలితాలు నిస్తాయి. అవార్డులను అందుకుంటారు. వారం మధ్యలో వృత్తిపరమైన అంశములలో, సామాజిక సంబంధాలలో వైరాగ్య భావనల అధికంగా ఉంటాయి. వాటిని అధిగమించే ప్రయత్నాలు చేయాలి. భాగస్వామి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వాగ్వాదములకు దూరంగా ఉండాలి. ముఖ్య విషయాలలో ఆటంకాలు వాయిదా ఇబ్బంది కలిగిస్తాయి.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

ప్రారంభం విందు వినోదాలతో, ఆహ్లాదకరంగా సంతోషంగా స్నేహితులతో బంధుమిత్రులతో ప్రారంభమవుతుంది. గృహ వాతావరణం ఉత్సాహంగా ఉంటుంది. సంతాన విద్య అభివృద్ధికి సంబంధించిన విషయాలు వింటారు. ఆలోచనలు ఉద్వేగ పూరితంగా ఉన్నప్పటికీ ఫలవంతంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆకస్మిక బహుమానాలు అందుకుంటారు, భాగస్వామ్‌కి సంబంధించి కొత్త నిర్ణయాలు ఆశాజనకంగా ఉంటాయి. వృత్తిపరంగా అధిక శ్రమ, నూతన బాధ్యతలు, పోటీలలో విజయం కొరకు చేయి ప్రయత్నాలు, పూర్వ రుణాలు చెల్లిస్తారు, బంధు మిత్రుల రాకతో సందడి వాతావరణం. దీర్ఘకాలిక అనారోగ్యాల నుంచి ఉపశమనం పొందుతారు. గుర్తింపు గౌరవం శ్రమకు తగ్గిన ప్రతిఫలాన్ని పొందుతారు. వాతావరణం మీకు అనుకూలంగా ఉంటుంది.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో విద్యార్థులు విద్యాపరమైన అంశములు మీద శ్రద్ధను పెంచుకోవాలి. వాహనము కొరకు, గృహ నిర్మాణం కొరకు ప్రయత్నాలు చేస్తారు. వృత్తిపరంగా దూర ప్రదేశాలలో తోబుట్టువులకు నూతన అవకాశములు కొరకు మీ సహకారం ఉంటుంది. వ్యవసాయ అంశములు అనుకూలంగా ఉంటాయి. మిత్రులతో అనుకూలంగా ఉంటుంది. కుటుంబములోని స్త్రీల ఆరోగ్య, ఆదాయం అభివృద్ధికరంగా ఉంటుంది. వారం మధ్యలో విదేశీ ప్రయత్నాలు చేస్తారు. ఉపాసన బలాన్ని పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. స్నేహితులతో అభిప్రాయ బేధం రాకుండా జాగ్రత్త పడాలి.అధిక శ్రమ బాధ్యతలు ఉన్నప్పటికీ గుర్తింపు గౌరవాన్ని పెంచుకుంటారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రయత్నాలు అధికం చేస్తారు



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ధైర్యము, పరాక్రమం పెరుగుతుంది. నిర్ణయాలు ధైర్యంగా తీసుకుంటారు. దగ్గర ప్రయాణాలు చేస్తారు. మిత్రుల సహకారం ఆశించిన విధముగా అనుకూలంగా ఉంటుంది. ఆదాయము అనుకూలంగా ఉంటుంది. కుటుంబ వాతావరణం సందడిగా ఉంటుంది. వారము మధ్యలో విద్యార్థులు విద్య మీద ఆసక్తి పెంచుకోవాలి. గృహ వాహన సంబంధ అంశములలో చిన్నపాటి రిపేర్లకు మరమ్మతులకు అవకాశం. గృహవాతావరణం, ముఖ్యంగా తల్లి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వృత్తిపరంగా అధిక బాధ్యతలు శ్రమ ఉన్నప్పటికీ మీరు సమయానికి మీ పనిచేసే ఉన్నత అధికారుల ప్రశంసలను పొందుతారు. దానివలన వృత్తిపరమైన అలసట, అనారోగ్య భావనలు. సమయానికి విశ్రాంతి ఆహార స్వీకరణ మేలు.



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో నూతన వృత్తి కోసం ప్రయత్నం చేసే వారికి చాలా వరకు అనుకూలంగా ఉంటుంది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. చాలాకాలంగా చూస్తున్న రావలసిన ఆదాయమును అందుకుంటారు. కొన్ని పనులలో ఆటంకాలు ఆలస్యాలు ఉన్నప్పటికీ పట్టుదలగా వెళ్లే ప్రయత్నాలుమాట విలువ గౌరవం పెరుగుతుంది యదార్థవాది బంధు విరోధి అన్నట్లుగా మాట్లాడే మాట నిక్కచ్చిగా ఉండటం వల్ల కొందరు ఇబ్బంది పడే అవకాశం ఉంది. సంతాన అభివృద్ధి కొరకు కొత్త ప్రయత్నాలు చేస్తారు. వారి కొరకు సమయాన్ని కేటాయిస్తారు. దూర ప్రయాణాల కొరకు ప్రణాళికలు వేసుకుంటారు. కొత్త ప్రదేశాలు మనసుకి ఆనందాన్ని కలిగిస్తాయి. ఆధ్యాత్మిక వ్యక్తుల సహకారం, పెద్దల ఆశీస్సులు అనుకూలంగా ఉంటాయి.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ట 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఆరోగ్యం బాగుంటుంది. శారీరక శ్రద్ధ, అలంకరణ మీద ఆసక్తి పెరుగుతాయి. ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటుంది. మనసులోని కోరికలన్నీ నెరవేర్చుకోవడానికి కృషి చేస్తారు. దూర ప్రయాణానికి సంకల్పం చేస్తారు. ఆ కస్మికమైన ఖర్చులు ఉంటాయి. వ్యక్తిగత సంతోషం కొరకు అధికమైనప్పటికీ ఆనందాన్నిస్తాయి. భాగస్వామితో కలిపి నూతన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులకు రుణములు ఇస్తారు. కన్ను మరియు పన్ను వంటి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. అవసరమైతే వైద్యుల్ని సంప్రదించాలి. సంతానపరమైన అంశములలో అభివృద్ధికి సంబంధించిన విషయాలు ఆలోచన రేకెత్తిస్తాయి. గృహ ఆదాయం బాగుంటుంది. తల్లి తరపు బంధువుల నుంచి రాకపోకలుంటాయి. బహుమానములు అందుకుంటారు. నూతన వాహన కొనుగోలు కొరకు తోబుట్టువులతో సంప్రదిస్తారు.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో ఆధ్యాత్మిక ఆలోచనలలో, గురువుల ఆశీస్సులతో కలయికలతో ఉంటారు. కుటుంబంలో భాగస్వామితో అన్యోన్యతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. అధిక ఖర్చులతో మొదలైనప్పటికీ అవి ఉపయోగకరంగా ఉంటాయి. ఆత్మసంతృప్తిని వ్యక్తిగత అభివృద్ధిని కలిగిస్తాయి. మాట పట్టింపులు లేకుండా, వాగ్వాదములకు చోటు ఇవ్వకుండా ముందుకు సాగాలి. దూర ప్రయాణములలో కొత్త వ్యక్తుల పరిచయాలు. లాభాలు వచ్చినప్పటికీ వాటిని దుర్వినియోగము కాకుండా అనుకూలంగా మరల్చుకోవడానికి ప్రయత్నములు చేయాలి. సంతానము అభివృద్ధి కొరకు ఆలోచిస్తారు. వ్యవసాయ సంబంధ అంశములు మీద దృష్టి పెడతారు. ప్రతి విషయంలోనూ మానసికంగా ఆందోళన, వైరాగ్యంగా ఆలోచనలు ఉన్నప్పటికీ అధిగమించే ప్రయత్నం చేయాలి.



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ట 1,2 పాదములు

ప్రారంభంలో ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శిస్తారు. కుటుంబ సభ్యులతో సంతానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఆత్మీయ శ్రేయోభిలాషులైన స్నేహితుల పలకరింపులతో ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తిలో గౌరవం, ఆదాయపరమైన పెరుగుదల, ఆశించిన ప్రదేశములకు స్థాన చలనమునకు ప్రయత్నాలు అనుకూలంగా ఉండడం ఆనందాన్ని స్థాయి. సంతోషంగా శుభవార్తలతో వృత్తిపరమైన అభివృద్ధితో మొదలవుతుంది. దూర ప్రదేశాల నుంచి విలువైన బహుమానాలు అందుకుంటారు. మధ్యలో పుణ్య క్షేత్ర సందర్శనతో, నదీ స్నానాలు, గురువులను కలవడం వారి ఆశీస్సులు తీసుకోవడం, కొత్త ప్రదేశాలకు విరాళాలు ఇవ్వడం. సమయానికి నిద్ర, ఆహార స్వీకరణ అవసరం. నూతన విషయాలు తెలుసుకుంటారు.



## కుంభ రాశి

ధనిష్ట 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరంగా ఉన్నత అధికారుల సహకారంతో పనులు నెరవేరుస్తారు నూతన విషయాలు నేర్చుకుంటారు వృత్తిపరంగా అధిక బాధ్యతలు శ్రమ ఉంటాయి. గౌరవం పెరుగుతుంది. నూతన బాధ్యతలు అధికముగా ఉం డటం వల్ల ఆరోగ్యపరంగా కొంత ఇబ్బంది పడతారు ఇతరులకు సహకరిస్తారు. సమయమునకు తగిన విశ్రాంతి ఆహారము అవసరము. వ్యవసాయ సంబంధించిన అంశములలో కొంత ఘర్షణాత్మకంగా ఉంటుంది. తోబుట్టువులతో నిదానమవసరం. మధ్యలోభాగస్వామి సంబంధ అంశాలు ఒక్కలికి వస్తాయి. దగ్గరలో ఉన్న పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. అనుకోని ఒక వార్త ఘర్షణతో కూడిన ఆలోచన ఇస్తుంది. మిత్రులతో సన్నిహితులతో కలిసి చర్చిస్తారు. సంతాన సంబంధ విద్యా ఆరోగ్య అంశములలో కొన్ని ఉద్వేగాలకు లోనవుతారు.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభం లో విదేశీ ప్రయత్నం చేయువారికి కొంత వరకు అనుకూలంగా ఉంది. ఆత్మీయ వ్యక్తుల సహకారం మీకు మనోధైర్యాన్ని ఇస్తుంది. అధికఖర్చులు ఉన్నప్పటికీ, అవి సంతోషాన్ని, ఉపయోగపడ్డాన్ని సూచిస్తున్నాయి. సంతానానికి అభివృద్ధి కరంగా, విదేశీ పరమైన విద్యకి అవకాశంగా సూచనలు ఉన్నాయి.విద్యా పరంగా అభివృద్ధి పరంగా ఉంటుంది. పెద్దలు గురువుల ఆశీస్సులతో ముందుకు సాగుతారు వారం మధ్యలో వాహనములను నడిపేటప్పు డు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. నూతన గృహ వాహన కొనుగోలు అంశములలో ఆచితూచి అడుగు వేయాలి. వృత్తిపరంగా కొంత అధిక శ్రమకు, అపార్థములకు, నూతన బాధ్యతలకు అవకాశము ఉంది. వృత్తిపరముగా సంబంధం లేని వ్యక్తుల విమర్శలు చికాకును కలిగిస్తాయి.


ఆషికా రంగనాథ్